నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
సోమవారం | 30 సెప్టెంబరు 2024 | పేజీలు 8

### ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ
# హెల్మెట్ ధరించాలి

- ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి జస్టిస్ మన్మధరావు

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా వినియోగింకోవాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జి, అడ్మినిస్ట్రేటివ్ జడ్జి(కర్నూలు, నంద్యాల) జస్టిస్ మన్మధరావు పేర్కొన్నారు. ఆదివారం జిల్లా న్యాయస్థాన ఆవరణంలోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో టీజీవీ గ్రూప్ సహకారంతో ద్విచక్ర వాహనదారులకు మిగతా 2లో


హెల్మెట్లు అందజేస్తున్న ఏపీ హైకోర్టు జడ్జి మన్మధరావు

డివిజన్ కేంద్రమైన పత్తికొండ చుట్టు ప్రక్కల ప్రాంతంలో ప్రభుత్వ భూములు, కొండలు, గుట్టలు, వంకలు, పొరంబోకు స్థలాలను సైతం భూ కబ్జాదారులు కన్ను పడితే వదలడం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఆరోణలు, ఫిర్యాదులున్న యధేచ్ఛగా కబ్జాలకు పాల్పడుతున్నారన్నది అందరికి తెలిసిన విషయం. ముడుపుల మత్తులో రెవిన్యూ అధికారులు, సిబ్బంది, సర్వేర్లు భూ కబ్జాదారులకు, రియల్ ఏస్టేట్ వ్యాపారస్థులకు వత్తాసు పలుకుతుండడంతో వారి ఆగడాలకు అంతులేకుండాపోతుందని, ప్రభుత్వ స్థలాలను భూ కబ్జాదారులకు రెవిన్యూ అధికారులు అప్పనంగా అప్పజేబుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.
కింది స్థాయి నుండి పై స్థాయి అధికారుల వరకు ఈ విషయాన్ని తెలియజేసినా, ఏటువంటి చర్యలు తీసుకోవడం లేదన్న విషయంపై సూర్య ప్రత్యేక కథనం..

- గుట్టు చప్పుడు కాకుండా కబ్జాదారుడు గుట్ట చదును
- కబ్జాదారునికి రెవెన్యూ అధికారులు వత్తాసు
- ముడుపుల మత్తులో రెవెన్యూ అధికారులు
- అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోని వైనం

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణ శివారులో ఎకరా మొత్తం కొండ గుట్ట, రాళ్లు ఉన్న విలువైన భూమి కావడంతో ఆ భూమిపై కన్నేసిన కబ్జాదారుడు గుట్టు చప్పుడు కాకుండా గుట్టను కబ్జా చేయడానికి పగడ్భందీగా ఏర్పాట్లు చేసుకున్నాడు. చదును చేసిన భూమి చుట్టు ప్రాంతమంతా బండలు పాతి అక్రమించుకోవడానికి తెరలేపాడు. ప్రభుత్వ భూమిని యధేచ్ఛగా అక్రమించుకుంటున్న రెవిన్యూ అధికారులు అటువైపు కన్నెత్తి కూడ చూడడం లేదని, రెవిన్యూ సిబ్బంది మిగతా 2లో

## గుట్టుగా
# "గుట్ట కబ్జా"



గుట్టను చదును చేసుకొని బండలు నాటుకున్న కబ్జాదారుడు



## వామ్మో..
# దసరా..!

- సామాన్యుల పై నిత్యావసరాల పిడుగు
- కొనబోతే కొరివి..అమ్మబోతే అడవి
- కూరగాయలు తగ్గనంటూ దూకుడు
- చుక్కలు చూపుతున్న ధరలు
- కళ్లెం వేసేది ఎవరు..?

**ఎమ్మిగనూరు, మేజర్‌న్యూస్ ప్రతి నిధి :** సామాన్య ప్రజలు బతుకు బారం అవుతుంది ..దినదిన గండంగా బతుకు బండి నడుపుకుంటున్నారు.. ఏది కొందాం అన్నా కొనేటట్టు లేదు.. ఏది తిందాం అన్న తినెటట్టు లేదు అన్న చందంగా ధరల పిడుగు ధడ పుట్టిస్తుంది.. కొనబోతే కొరివి.. అమ్మబోతే అడవి అన్న సామెతకు అచ్చోచినట్టు ధరల పెరుగుదలతో వ్యాపారాలు కొనసాగుతున్నాయి.. నిత్యవసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటితే .. తామేమి తక్కువ కాదంటూ కూరగాయలు వంటింట్లో గాయాలు చేస్తున్నాయి.. ఆకుకూరలు కూడా మీకేందకు అనుకువగా అందుబాటులో ఉండాలంటూ అవి కూడా దూకుడుగానే ముందుకు పోతున్నాయి.మనకు నిత్యం అవసరం అయ్యే వంటనూనే 107 ఉండగా, కేంద్ర ప్రభుత్వం 20 శాతం జీఎస్టీ పెంచడంతో కాగిపోతూ ఏకంగా అదనంగా 30 రూపాయల నుండి 70 రూపాయలకు పెరిగిపోయింది.. ఇలా చుక్కలు చూపుతున్న ధరలకు మిగతా 2లో



# ఢీ అంటే ఢీ..

- టీడీపీ,బీజేపీ మధ్య మాటల తూటలు
- నేతల మాటల్లో అంతుచిక్కని నిజాలు
- ఆదోని అభివృద్ధికి పంగనామాలు


సమావేశంలో మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షుడు

కర్నూలు జిల్లా ఆదోనికూటమి కొలిమిలా కాలిపోతుంది. టీడీపీ, బిజెపిల మధ్య ఆగాధం పెరిగింది. విమర్శ, ప్రతి విమర్శలతో రెండు పార్టీల నేతలు ఢీ అంటే ఢీ అంటున్నారు సినీ నటులతో పోల్చుకుంటూ, రాజకీయ క్రీడకు శ్రీకారం చుట్టారు. కూటమిలో కలిసినట్టుగా ఉండి ఆదోని రూపు రేఖలు మార్చాల్సిన ప్రధాన పానరీ పార్టీల నేతలు అభివృద్ధికి పంగ నామాలు పెట్టేలా ప్రవర్తిస్తున్నారు. వ్యక్తిగత విమర్శలతో జనంలో విరక్తిని పెంచుతున్నారు. 2లో

# యువతలో పెరుగుతున్న గుండె జబ్బులు

- కిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 2కె రన్
- హాజరైన జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్


2కెరన్‌ను ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్

సూర్య

సోమవారం | 30 సెప్టెంబరు 2024

# ఢీ అంటే ఢీ..



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

**ఆదోని, మేజర్ న్యూస్ :** ఆదోనిలో రాజకీయాన్ని తెలుగుదేశం, బిజెపి నేతలు రక్తీ కట్టిస్తున్నారు. మొన్నటి దాక కూటమి పేరుతో కలిసి మెలిసి తిరిగారు. ఎన్నికల్లో గెలిచాక ఎడమొహం... పెడా మొహం పెట్టారు. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ, పార్టీల పరువును దిగజార్జుతు న్నారు. మా పార్టీ గొప్పదంటే మా పార్టీ గొప్పదంటూ విమర్శలు చేసు కుంటున్నారు. సినీనటులతో పోల్చుకుంటూ, ప్రజల్లో చులకన అవుతు న్నారు. ఆదోనిని అభివృద్ధి చేయాల్సిన నేతలే బజారుకు వచ్చి ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నారు. కూటమి ఒప్పందాలకు కాలరాసి ఆదోని ప్రజలను వెర్రివాళ్లుగా చేస్తున్నారు.

**నాయుడు వర్సెస్ పార్థుడు :** ఆదోని కూటమిలో టీడీపీ సీనియర్ నేత మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడుకు ప్రస్తుత ఎమ్మెల్యే పార్థసారధికి విభేదం తారాస్థాయికి చేరింది. ఎమ్మెల్యేగా గెలిచాక పార్టీ బలం పేరుతో పార్థిసారధి వైసీపీ నేతలు అక్కున చేర్చుకోవడంలో బిజి బిజీ అయ్యారు. ఐదు సంవత్సరాలపాటు తమను తమ పార్టీ ఎన్నో ఇబ్బందులకు గురి చేయడమేకాక అవినీతితో ప్రజలను పీడించుకు తిన్న వారికి ఎమ్మెల్యే ఆశ్రయం కల్పించడంపై మీనాక్షి నాయుడు మండిపడ్డారు. పార్థుడి తీరుపై బహిరంగంగానే విమర్శించారు. ఈ విషయంలో ఎమ్మెల్యే పార్థసారధికి సొంత పార్టీ బిజెపి నుంచి కూడ వ్యతిరేకత పెరిగింది. ఎంతో శ్రమించిన తమను కాదని కొత్తగా వైసీపీ నుంచి వచ్చిన వాళ్లకే పథకాలను అందించడం, వారితో రాసుకు, పూసుకు తిరగడం చేత సొంత పార్టీ నేతలే అలిగారు. ఈ విషయాన్ని జీర్ణించుకోలేని పార్థసా రథి మీనాక్షి నాయడుపై తీవ్ర విమర్శలు చేశారు. టీడీపీలో గ్రూపు రాజకీయాలను వెలేత్తి చూపారు. శనివారం జరిగిన మున్సిపల్ సమావేశంలో నాయుడు అనుచర గణంపై విమర్శల వర్షం కురిపించారు.

**పార్థ నటన మానుకో... టీడీపీ నేత రంగస్వామి నాయుడు :** ఎమ్మెల్యే పార్థసారధి సినీనటుడు కమలహాసన్‌ను మించిపోయారని టీడీపీ సీనియర్ నేత రంగస్వామి నాయుడు విమర్శించాడు. ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించి టీడీపీ జోలికొస్తే పరిస్థితి వేరుగా ఉంటుందని హెచ్చరించారు. రోజుకోమాట మాట్లాడుతూ, కాలం వెల్లబుచ్చడం మానేసి కేంద్రం నుంచి పెద్ద ఎత్తున నిధులు తెచ్చి ఆదోని అభివృద్ధి చేయాలన్నారు. సొంత పార్టీని సరిగా చూసుకొనే చేతకాక తమ పార్టీతో పని ఏమిటని మండిపడ్డాడు. మా పార్టీ జోలికొస్తే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటేష్ చౌదరి, బుద్దారెడ్డి, రామస్వామి, తిమ్మప్ప, సుబ్బు, గోపాల్, లక్ష్మి నారాయణ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

**నాయుడు మెప్పుకోసమే.. కునిగిరి :** మీనాక్షి నాయుడు మెప్పుకోసం టీడీపీ చోటా నాయకులు ఎమ్మెల్యే పార్థసారధిపై విమర్శలు చేస్తున్నారని బిజెపి జిల్లా అధ్యక్షుడు కునిగిరి నీలకంఠ పేర్కొన్నారు. ఆదివారం పాత్రికేయల సమావేశంలో ఆయన మట్లాడుతూ, పార్థసారధి మీనాక్షి నాయుడు ఒకరి వల్లే గెలవలేదని ప్రజలందరూ ఓట్లు వేయడం వల్లే గెలిచారన్నారు. టీడీపీ నేత రంగస్వామి నాయుడు సినీనటి బ్రహ్మానందాన్ని మించి హస్యం పండిస్తున్నారని ఎద్దేవా చేశారు. మా పార్టీ జోలికొస్తే మేము తిరగబడతామని తెలిపారు. ఇలా రెండు ప్రధాన పార్టీ నేతలు విమర్శలు చేసుకుంటూ, ఆదోని అభివృద్ధిని గాలికి వదిలేశారని ప్రజలు చీదరించుకుంటన్నారు. ఇప్పటికైనా కూటమి నాయకులు ఒకరిపై ఒకరు విమర్శలు మానుకొని ఆదోని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దేశాయి చంద్రన్న, నాగరాజు, కురువ గోపాల్, జిందే సాయి, రమాకాంత్, శివ, ఉపేంద్ర, మహిళా నాయకురాలు సుశీల, రత్నబాయి, తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో..దసరా..!

(మొదటి పేజి తరువాయి)

ధరలకు కల్లెం వేసేది ఎవరూ.. ఎలా జీవనం గడపాలన్నది ప్రతి సామాన్యుడి మదిలోని అంతులేని ప్రశ్న.. కేంద్రంలో ముచ్చటగా మూడో సారి పాలన పగ్గాలు చేపట్టి బాజాపా పాలకులు ప్రతి దానిపై ట్యాక్సుల పేరిట ధరలు పెంచడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. నెలన్నర రోజుల క్రితం కాస్మోటిక్స్‌పై 30 శాతం ట్యాక్సులు వేసిన వారు 10 రోజులు కింరతం వంటనూనేను మరింత మరిగించారు.. ఏకంగా 20 శాతం ట్యాక్సుపెంచేసి సామాన్యుడిని వామ్మో దసరా ఎలా అనే అయోమయంలోకి నెట్టారు..

**ఓ సారి నిత్యవసరాలు ధరలు చూస్తే.. :** రోజు వంటింటి వాడుకలో ఉండు పోపుల పెట్టె నుండి ప్రతిది ధరల పరిశీలన చేస్తే కంది బ్యాళ్లు 180 రూపాయలు ఉండగా ఏ పప్పు దినుసులు 140 రూపాయలకు తగ్గనంటున్నాయి.. వెల్లుల్లి 400 ధరతో ఎన్నడూ లేని విదంగా దూకుడుగా మార్కెట్‌కు నేనే రాజు.. నేనే మంత్రి అంటూతెల్లగా మెరిసి పోతు సామాన్యుడికి అందకుండా మెరుపులా చమక్ మంటోంది.. చింతపండు 200 వరకు ఉండగా పోపుల పెట్టేలో వాడే జీలకర్ర కూడా 600 కిలో అంటూంది.. ఎండు మిర్చి 280 వరకు రావాలని తెల్లగడ్డ తో పోటీలో ఉంటుంది.. పండగ ఎందుకు దండగ పరమాన్నంలో సరిపెడితే పోలా అనే విదానమైన ఆలోచనలు కల్పిస్తుంది..

**కూరగాయాలు.. ఆకుకూరలు :** కూరగాయల మార్కెట్‌కు వెళ్దామన్నా భయం.. భయం.. ఏ కూరగాయకు ఆ కూరగాయ పోటిలో ముందుం టానంటున్నాయి.. కూరగాయల రారాజు వంకాయ 60 రూపాయలు పలుకుతుండగా టమోట మోత మళ్లీ మొదలు పెట్టి 50 రూపాయలు కు మూడు కిలోలు అమ్మకాలు ఉన్న నేపద్యంలో అకస్మికంగా కిలో 60 రూపాయలు దాటింది.. క్యారెట్, బీట్‌రూట్, బీన్స్ , గోబిపూవ్వు, ఆలు, ( బంగాళదుంప ) బెండకాయ, బీరకాయ దోసకాయ, గోరు చిక్కుడు, చిక్కుడు పోటా పోటిగా 50 రూపాయలకు కిలోకు తగ్గనంటున్నాయి.. ఇక ఉల్లి మళ్లీ ఘాటుఎక్కిందనే చెప్పాలి..

**అందలమెక్కిన ఆకుకూరలు.. :** ఇదిలా ఉండగా ఆకుకూరలు కట్ట కడితే కట్టారు కాని ధరను మాత్రం అన్నింటికంటే మా రుచికి తగ్గ విదంగా దూసుకుపోనివ్వండి అంటూ కట్ట ధర కొత్తిమీర 50 రూపాయలకు చేరువలో ముందుకు పోయింది.. అల్లం 100కే చేరువంటూ తోడైంది.. పాలకూర . తోటకూర, గోంగూర, మెంతికూర, పుదీనా లాంటి ఆకుకూరలు కూడా అందకుండా ధరలను పెంచేసుకున్నాయి.. ఆకుకూరలతో అన్న కాస్తా ఊరటిద్దాం అనుకుంటే అందనంత ఎత్తులో ఆరోగ్యాన్ని అందించేందుకు దూరమౌతున్నాయి..

**కోడి, కోడిగుడ్డు చిత్రం భళారే విచిత్రం :** ఎమ్మిగనూరులో కోడి, కోడిగుడ్డు ధరలు చిత్రం భళారే విచిత్రంగా కొనసాగుతూ ఉంటాయి.. 170 మొదులు కుని 240 రూపాయలు వరకు వ్యాపారులు మాంసం ప్రియుల జేబులు గుల్లా చేస్తుంటారు.. ధరల మాట దేవుడెరుగు అనుకుంటే సంఘాల ముసుగులో తూనికల్లో మోసాలు.. నాటు కోడి ప్రియులను మరింత మొసపూరితంగా బాయిలర్ కోడిలోనే గుడ్డుపెట్టె జాతి కోళ్లను నాటుకోడిగా విక్రయాలు చేపట్టడం జరుగుతూనే ఉంది.. ఇది తెలియని పట్టణ వాసులు నాటుకోడి అని కిలో 550 రూపాయలకు కొని మోసపోతున్నారు. కర్నూలు కేంద్రంగా తరలివ స్తున్న బాయిలర్ గుడ్డు కోడి విక్రయాలతో చికెన్ సెంటర్లు మూడు పూలు ఆరుకాయలుగా వ్యాపారాలు సాగించి ధరలతో దండుకుంటున్నారు. గుడ్డు రేటు 6 రూపాయలతో మొదలై 7.50 రూపాయల వరకు విక్రయాలు చేపడుతున్నారు. అందుకే ఎమ్మిగనూరులో కోడి చిత్రం భళారే విచిత్రంగా కొనసాగుతుంది.

## గోనెగండ్లలో పారిశుద్ధ్య పనులు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :**

మండల కేంద్రమైన గోనెగండ్లలో గత నాలుగు రోజులుగా పంచా యతీ సిబ్బంది పారి శుద్ధ్యపనులు చేపడుతున్నారు. డెం గ్యూ, మలేరియ, తదితర అంటువా ధ్యులు ప్రభల కుండా ఉండేందుకు గాను ముందుజాగ్రత్త చర్యలో బాగంగా మురికి కాలువలను శుభ్రం చేయ డం, అందులోని చెత్తను గ్రామ శివార్ల కు తరలించడం, బ్లీచింగ్ పౌండర్ వీదుల్లో, మురికి కాలుల్లో చల్లడం దోమలు పెరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా చేస్తున్నామని, గ్రామంలో ఏదైన సమస్య ఉంటే మా దృష్టికి తీస కురావాలని మేజర్ సర్పంచ్ హైమావతి, పంచాయతీ కార్యదర్శి సతీష్ శానిటరీ ఇన్స్పెక్టర్ మలాంగ్ కోరారు.

## యువతలో పెరుగుతున్న గుండె వ్యాధులు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:**

పుతరి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని కర్నూలు జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ అన్నారు. అంతర్జాతీయ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం కర్నూలు కిమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కెరన్‌కు ఎస్పీ ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో యువత గుండె సమస్యలతో బాధపడుతున్నట్లు మనం చూస్తున్నామన్నారు. వైద్యులు సూచించిన విధంగా మనం పాటిస్తే ఆరోగ్యంగా ఉంటామన్నారు. అనంతరం కిమ్స్ హాస్పిటల్ సీఓఓ డాక్టర్ సునిల్‌సేపురి మాట్లాడుతూ కిమ్స్ హాస్పిటల్‌లో ఒక చోటు ఐదుమంఆది కార్డియాలజిస్టులు, కార్డియోథొరాసిక్ సర్జన్ బృందంతో సేవలు అందిస్తున్నామన్నారు. ఈ 2కెరన్ రాజ్‌విహార్ సర్కిల్ వద్ద నుంచి ప్రారంభమై కలెక్టరేట్ వద్ద ముగిసింది. ఈ రన్‌లో హాస్పిటల్ సిబ్బందితోపాటు స్థానికులు పాలొ న్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు నాగేంద్రప్రసాద్, సందీప్‌కుమార్, అరుణ, పీటర్‌ప్రవీణ్, ఫరూక్,మార్కెటింగ్ హెడ్ ఆనంద్,మేనేజర్లు షామీద్ బాషా,మోతిబాషా, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుట్టుగా "గుట్ట కబ్జా "..

(మొదటి పేజి తరువాయి)



కబ్జాకు గురవుతున్న ప్రభుత్వ భూమి

భూ కబ్జాదారునికి వత్తాసు పలుకుతుండడంతో దర్జాగా కబ్జాకు పూనుకున్నాడని ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారు. కబ్జాకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు ఫిర్యాదు చేసిన రెవిన్యూ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఫిర్యాదుదారులు తెలిపారు. ఇంటి స్థలాలు లేని నిరుపేదలు, విలేకరులు 706 సర్వే నెంబర్ గల ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలాలు ఇవ్వాలని పలుమార్లు రెవిన్యూ అధికారులకు అర్జీలు సమర్పించినా పట్టించుకోని అధికారులు ముడుపుల మత్తులో కబ్జాదారునికి వత్తాసు పలుకుతున్నారని ప్రజలు వాపోతున్నారు. డివిజన్ కేంద్రంలో డివిజన్ అధికారులు ఉన్న పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు సర్వత్రా విమర్శలు చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని అక్రమించుకుంటున్న కబ్జాదారునిపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే..

## ద్విచక్ర వాహనం నడిపే ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

(మొదటి పేజి తరువాయి)

హెల్మెట్‌ల పంపిణీ కార్యక్రమంలో ఏపీ హైకోర్టు జడ్జి మన్మధరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్ది, జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాష, జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.లీలావెంకటశేషాద్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ మన్మధరావు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. గతంలో నేను హైదరాబాద్‌లో న్యాయవాదిగా ప్రాకీస్టు చేస్తున్న క్రమంలో వివిధ ప్రాంతాలకుద్విచక్ర వాహనంపై ప్రయాణం చేయాల్సి వచ్చేదని, అప్పుడు హెల్మెట్ వాడకం అలవాటు ఉండటం వల్ల ప్రమాదాల నుంచి బయట పడటం జరిగిందన్నారు. హెల్మెట్లు తీసుకున్న వారు హెల్మెట్లను ఇంట్లో ఉంచుకుండా తప్పనిసరిగా ధరించి ఇతరులలో స్ఫూర్తిని నింపాలన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూ జి.కబర్ది మాట్లాడుతూ ద్విచక్ర వాహన దారులకు టీజీవీ ఫౌండేషన్ హెల్మెట్లు అందజేయడం అభినందనీయమన్నారు. కుటుంబ సభ్యులు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని భద్రతా ప్రమాణాలను పాటిస్తూ వాహనాలను నడపాలన్నారు. జిల్లా కలెక్టర్ జి.రంజిత్‌బాష మాట్లాడుతూ హెల్మెట్ ధరించడం వల్ల పెద్ద ప్రమాదంతో సైతం చిన్న గాయాలతో బయటపడే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి నెలలో ఒకసారి రహదారి భద్రతా సమావేశాలు నిర్వహించి వాహనదారులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ మాట్లాడుతూ వాహనం నడిపేవారు హెల్మెట్ వాడటం తప్పనిసరి అన్నారు. దీని వల్ల మీ ప్రమాదాలకు రక్షణ ఉంటుందన్నారు. అంతకుముందు ఏపీ హైకోర్టు జడ్జి పోలీసు, స్కౌట్స్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తులు, టీజీవీ సంస్థల లీగల అడ్వైజర్ శ్రీనివాసులు, న్యాయవాదులు పాల్గొన్నారు.



పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తున్న దృశ్యం

# ఏపీటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి


ఏపీటీఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఏపీటీఎఫ్ ఆవిర్భవించి 80 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అక్టోబర్ 6, 7, 8 తేదీలలో విజయనగరం లో జరిగే ఓక్ జూబ్లీ వేడుకలు మరియు 20వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎం. మధుసూదన్ రావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కె. సాంబశివుడు, నంద్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బి. మాధవ స్వామి, నగిరి శ్రీనివాసులు ఉపాధ్యాయులను కోరారు. ఆదివారం స్థానిక ఏపీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏపీటీఎఫ్ నాయకులు రాష్ట్ర మహాసభల గోడపత్రికలను ( వాల్ పోస్టర్స్) ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలను విజయనగరంలోని పూల్ బాగ్ రోడ్డులో ఉన్న జై కన్వెన్షన్ మార్పు బాలకృష్ణమ్మ ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మహాసభల్లో రాష్ట్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, విద్యావేత్తలు, మేధావులు పాల్గొంటారని వారు చెప్పారు. ఈ సభలలో విద్యా ప్రగతి ,ఉపాధ్యాయ సంక్షేమం, సమాజ శ్రేయస్సు, మహిళా సాధికారత పై సదస్సు, పింఛన్లు, నూతన జాతీయ విద్యా విధానం 2020, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై అనుసరిస్తున్న విధానాలపైన చర్చించి తీర్మానాలు చేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని వారు తెలిపారు. ప్రాథమిక పాఠశాల విలీకరణ జీవో 117 ను రద్దు చేయాలని, సిపిఎస్, జిపిఎస్ లను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, వేతన సవరణ కమిషన్ నియమించాలని, 30 శాతం మధ్యంతర భృతిని తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. కావున ఏపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మల్లెల పుల్లయ్య, ఆవుల మునిస్వామి, ఎం. పవన్ కుమార్, టి.గోపాల్ రావు, నగిరి వెంకటేశ్వర్లు, ఎన్. రాంప్రసాద్, ఎం. పోలియా నాయక్, బాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# హాలహర్విలో రోడ్లపై నిలిచిన వర్షపు నీరు..

జాతీయ రహదారిపై డ్రైనేజీ లేక కాలనీల్లో నిలుస్తున్న వర్షపునీరు..


వర్షపు నీటితో మునిగిన హార్దగేరి రోడ్డు

**హాలహర్వి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన హాలహర్వి లో హార్దగేరి రోడ్డులో చిన్నపాటి వర్షానికే రోడ్లపై వర్షపు నీరు నిలిచి వాహనదారులు కు ఇబ్బందులు కలుగజేస్తుంది. ఆదివారం కురిసిన వర్షానికి జాతీయ రహదారి పక్కనున్న కాలనీల కంటే ఎత్తుగా వేయడంతో మండల కేంద్రంలో డ్రైనేజీ నిర్మాణం చేపట్టక పోవడంతో కాలనీల్లో మురుగునీరు ఎక్కడ వెళ్లలేక నిలిచిపోవుతుంది. దీనిపై జాతీయ రహదారి 167 అధికారులు కు, పంచాయతీ అధికారులు కు విన్నవించినా వారు ఇంత వరకు జాతీయ రహదారికి ఇరు వైపులా డ్రైనేజీ నిర్మాణం చేపట్టలేదు. దీంతో ప్రతి సారి వర్షం వచ్చినప్పుడు వర్షపు నీరు నిలిచి అటు కాలనీవాసులకు హార్దగేరి గ్రామానికి వెళ్లే వాహనదారులకు ఇబ్బందులు గురి చేస్తుందని మండల అధికారులు మండల కేంద్రంలో జాతీయ రహదారికి ఇరు వైపులా డ్రైనేజీ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. వర్షపు నీరు దాదాపు ఒక రోజుపాటు రోడ్డుపై నిలుస్తుందని ప్రజలు పట్టణంలోకి రావాలంటే ఇదొక్క మార్గమే ఉన్నందున అవస్థలు పడుతున్నారని కావున జిల్లా అధికారులు దీనిపై దృష్టి సారించి ప్రత్యేక నిధులు కేటాయించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

# మానవతా సంస్థతో విడదీయరాని అనుబంధం

**కర్నూలు, మేజర్‌న్యూస్‌ప్రతినిధి:** మానవతా స్వచ్ఛంద సేవా సంస్థలో తనకు విడదీయరాని అనుబంధం ఉందని డ్వామా పీడీ అమర్నాథ్‌రెడ్డి అన్నారు. ఆదివారం నగరంలోని మానవతా జిల్లా కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం కమిటీ చైర్మన్ యుగంధర్‌శెట్టి, నగర అధ్యక్షుడు శోభన్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ మానవతా సేవలు ప్రశంసనీయమన్నారు. తాను సభ్యునిగా ఉండటం గర్వకారణంగా ఉందన్నారు. ప్రతి పౌరుడు ప్రకృతిని ప్రేమించాలని, కాపాడాలన్నారు. గాలి, మట్టి, నీరు విపరీతంగా కలుషితమవుతుందని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న అమర్నాథ్‌రెడ్డి సన్మానించారు. మానవతా సంస్థ ప్రతినిధులు శివారెడ్డి, హరికిషన్, రమణ, శేషయ్య, ప్రభాకర్, చింతపల్లి రామక్రిష్ణ, సుధీర్‌రాజు, అశోక్,


అమర్నాథ్‌రెడ్డి సన్మానిస్తున్న దృశ్యం

మహమ్మద్‌మియా, మీనాక్షిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, తిరుపతిసాయి, బాలక్రిష్ణారెడ్డి, వీరప్రతాప్, సురేష్, సఖ్యత, మిజమిల్, రాజు, సూరి, రాజశేఖర్‌రెడ్డి, వరప్రసాద్ పాల్గొన్నారు.

# జీవో-117 రద్దు చేయాలనే ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** గత ప్రభుత్వ విధానాలతో అస్తవ్యస్తంగా మారిన విద్యా వ్యవస్థను గాడిన పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సంస్కరణలలో భాగంగా వచ్చే విద్యా సంవత్సరం ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ జీఓ 117ను రద్దు చేసి, మూడు నాలుగు ఐదు తరగతులను తిరిగి ప్రాథమిక పాఠశాలల్లో కలపాలని నిర్ణయం తీసుకోవడం పట్ల షెడ్యూల్డు ట్రైబ్స్ టీచర్స్ ఫెడరేషన్(ఎస్టీటీఎఫ్) జిల్లా అధ్యక్షులు సి.నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఎస్టీటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలోఅధికారంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం జీవో నం.117ను తీసుకొచ్చి 3,4,5 తరగతులను సమీప ఉన్నత పాఠశాలలలో



విలీనం చేసిందని ఫలితంగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు మూతబడ్డాయని, 15వేల ఎస్జీటీ పోస్టులు రద్దయి తొమ్మిది వేల పైబడి ప్రాథమిక పాఠశాలలు ఏకోపాధ్యాయ బడులుగా మారిపోయాయన్నారు. ఎన్నికల ముందు ఎన్డీయే ఇచ్చిన హామీ మేరకు ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఉత్తర్వులను రద్దు చేయాలని పాఠశాల విద్యా శాఖ నిర్ణయించిందని వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ రద్దు అమల్లోకి వచ్చేలా కసరత్తు చేస్తోందని అన్నారు. జిల్లా ఉపాధ్యక్షులు పి. రాము మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బదిలీలలతోపాటు పదోన్నతులకు ప్రత్యేకంగా చట్టం చేయాలని ప్రభుత్వం భావిస్తోందని ఇందుకోసం గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల చట్టాలను అధ్యయనం చేస్తుందని అన్నారు. త్వరలోనే 2003 లో నియామకం పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింప చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, చంద్రమోహన్, రవీంద్ర బాబు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# 1000 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గుమితం తాండ గ్రామంలో సారా తయారి స్థావరాల పై ఎస్సై సునీల్ కుమార్ వారి సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఆదివారం ఉదయం నిర్వహించిన ఈ దాడుల్లో వెయ్యి లీటర్ల బెల్లంఊట 30 లీటర్ల నాటుసారా ధ్వంసం చేశామని తెలిపారు. నాటుసారా తయారీ అమ్మకం రవాణా వంటి కార్యకలాపాలు మండలంలో ఎవరైనా నిర్వహిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడులలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరుస బైక్ దొంగతనాలతో హడలిపోతున్న ప్రజలు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలో వరుస బైక్ దొంగతనాలతో ప్రజలు హడలిపోతున్నారు. ఇంటి ముందు ఆపుకున్న బండ్లను ఎత్తుకెళ్తుండటంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. తిమ్మాపురం గ్రామానికి చెందిన పెద్దిమోహన్ అనే వ్యక్తి బైక్‌ను దొంగిలించగా, తాజాగా తమ్మడపల్లె గ్రామంలో శుక్రవారం రాత్రి ఒక బైక్, శనివారం రాత్రి కాకనూరుకు చెందిన శివకుమార్ బైక్ దొంగతనానికి గురైనట్లు బాధితులు మహానంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. వరుస బైక్ చోరీలతో ఇళ్ళ వద్ద ద్విచక్ర వాహనాలను పెట్టుకునేందుకు భయపడుతున్నారు. దీనిపై పోలీసులు తగు చర్యలు తీసుకొని దొంగతనాలను అరికట్టాలని కోరుతున్నారు.

# సైబర్ భద్రత, ఆత్మహత్యల నివారణ

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** సైబర్ భద్రత మరియు ఆత్మహత్యల నివారణ అంశంపై నంద్యాల ముస్లిం జేఏసి ఆధ్వర్యంలో అక్టోబర్ 1న నేషనల్ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సును ఏర్పాటు చేసినట్లు ముస్లిం జేఏసి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జేఏసి కన్వీనర్ మౌలానా అబ్దుల్ మాట్లాడుతూ సైబర్ లోన్ ఉచ్చుతో ఎంతో మంది ఆస్తులు పోగొట్టుకొని ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ఆత్మస్థైర్యం, అవగాహన కల్పించేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సదస్సుకు నంద్యాల పట్టణ ప్రముఖులు పాల్గొంటున్నారని, అన్ని వర్గాల ప్రజలు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం జేఏసి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా శాంతికి భంగం కలిగిస్తే కఠిన చర్యలు

– జిల్లా వ్యాప్తంగా రౌడీషీటర్లకు కౌన్సిలింగ్



టూ టౌన్ పోలీసుస్టేషన్‌లో కౌన్సిలింగ్ ఇస్తున్న సీఐ ఇస్మాయిల్

**నంద్యాల క్రైం, మేజర్‌న్యూస్ :** ప్రజా శాంతికి భంగం కలిగిం చినా, అసాంఘిక కార్యకలాపా లు చేపట్టినా కఠిన చర్యలు తప్పవని పోలీసు అధికారులు రౌడీషీటర్లను హెచ్చరించారు. ఆదివారం నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసుస్టేషన్ల పరిధుల్లోని రౌడీషీటర్లను, అనుమానితుల ను, నేర చరిత్ర కలిగిన వారిని పోలీసుస్టేషన్‌లలో కౌన్సిలింగ్ ఇచ్చారు. సత్ప్రవర్తనతో జీవించా లని, నేర ప్రవృత్తికి స్వస్తి పలికి ఏవైనా వ్యాపారాలు లేదా పనులు చేసుకొని ప్రశాంతంగా జీవించాలన్నారు. అన్ని పోలీసుస్టేషన్ల పరిధుల్లో ఉన్న అనుమానితులపై నిరంతరం పోలీసు నిఘా ఉంటుందని, ప్రతి కదలికను పోలీసు శాఖ క్షుణ్ణంగా పరిశీలిస్తుందన్నారు. జిల్లాలో ఎంతటివారైనా అసాంఘిక కార్యకలాపాలైన మట్కా, జూదం, అక్రమ మద్యం జోలికి వెళ్లితే పిడి యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.

# ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడాలి

**ఓర్వకల్లు మేజర్ న్యూస్ :** ప్రజాసమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జయ రామకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని నన్నూరు గ్రామంలోని గ్రామ సిపిఎం పార్టీ శాఖ మహాసభ టీ మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రామకృష్ణ మండల నాయకులు నాగన్న పార్టీ సభ్యులు మధుసూదన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నన్నూరు గ్రామంలో నెలకొన్న సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయాలని సభ్యులకు తెలియజేశారు. ముందుగా పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం నన్నూరు పార్టీ శాఖ కార్యదర్శిగా ఎస్ మధుసూదన్ ఏకగ్రీవంగా సభ్యులు ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాంసం భాష సలాం భాష దస్తగిరి భాస్కర్ దానమయ్య సిద్దయ్య బొజ్జన్న స్వాములు ఆకుల మధు తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన బనవాసి గురుకుల విద్యార్థులు



**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఈ నెల 26వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా క్రీడల అథారిటీ ఆధ్వర్యంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారు అథ్లెటిక్స్ పోటీలను జిల్లా స్థాయిలో నిర్వహించగా ఆ పోటీలలో ఎమ్మిగనూరు మండలం బనవాసి గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయికి అథ్లెటిక్స్ విభాగంలో ఇద్దరు విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది 3,000 మీటర్ల విభాగంలో సింధూర 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని, 200మీటర్ల విభాగంలో కె అశ్విని 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ పి.సామ్రాజ్యం విద్యార్థులను పిఈటీ ప్రభావతిని అభినందించారు.మరిన్ని విజయాలు సాధించి పాఠశాల యొక్క కీర్తి పతాకాన్ని రాష్ట్రస్థాయిలోనిలపాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి సుధాకర్, డి హమీద్, మనోహర్, పాండురంగ ,సతీష్ కుమార్, రషీద్ ఆశలత ,మహా నందమ్మ, ఉమా, కీర్తన సుజాత,ఫైజూన్ అబిదాబి దితరులు పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాల పుస్తకావిష్కరణ



దసరా ఉత్సవ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** చాగలమర్రి పట్టణంలో గ్రామ దేవత దాగలమ్మ ఆలయంలో దసరా ఉత్సవాల పుస్తకావిష్కరణ ఆదివారం నిర్వహించారు. స్థానిక ఆలయంలో కమిటీ సభ్యులు వైసీ నరసింహారెడ్డి, వల్లం రాము, గుత్తినరసింహులు,పివి సుబ్బారెడ్డి,నర్సిరెడ్డి జెట్టినాగరాజు ఆధ్వర్యంలో పుస్తకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చే నెల3వ తేదీ నుంచి 13వ తేదీ వరకు దసరా ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఆలయంలో ప్రతి రోజూ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి పుల్లయ్య శర్మ,ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

## రేపు సీఎం చంద్రబాబు రాక

**– ఎన్టీఆర్ భరోసా మిషన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటున్న సీఎం**
**– ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, ఎస్పీ**

**పత్తికొండ టౌన్, మేజర్ న్యూస్ :** పత్తికొండ నియోజకవర్గంలో పుచ్చకాయలమడ గ్రామానికి అక్టోబర్ 1న సీఎం చంద్రబాబు పత్తికొండ నియోజకవర్గంలో పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రంజిత్ బాష పేర్కొన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ, మంగళవారం సీఎం చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా జిల్లా కలెక్టర్ రంజిత్‌బాష, జాయిట్ కలెక్టర్ నవ్య, సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్, ఆర్డీఓ రామలక్ష్మి, డిఎస్పీ వెంకటరామయ్య, అధికారులు పుచ్చకాయల మడ గ్రామానికి చేరుకొని సీఎం వస్తున్న సందర్భంగా, గ్రామాన్ని సందర్శించి పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తూ, హెలిప్యాడ్ స్థలాన్నిచ పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్ నాణ్యత, ప్రజలకు ఏల్ఈడి స్కీన్లను పరిశీలించారు. అనంతరం జిల్లా అధికారులు మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు నాయుడు ఎన్టీఆర్ భరోసా పింఛన్ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## అట్టహాసంగా ప్రారంభమైన సీబీఎస్సీ ఫుట్‌బాల్ పోటీలు

**– ప్రారంభించిన కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు**



జ్యోతి ప్రజ్వలన చేసిన ఫుట్‌బాల్ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం



పోటీల్లో తలపడుతున్న జట్లు

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** నగర శివారులోని లక్ష్మిపురంలో ఉన్న రిడ్జ్ పాఠశాలలో సీబీఎస్‌సీ క్లస్టర్డ్ 7 ఉమ్మడి తెలుగు రాష్ట్రాల ఫుట్‌బాల్ పోటీలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి అండర్14, 17, 19బాలుర జట్లు 143పాఠశాలల నుంచి 3,500లమంది హాజరయ్యారు. ఈ పోటీలను కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ విద్యార్థులు అందరూ క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి గొప్ప విజేతలుగా రాణించాలన్నారు. కర్నూలులో ఇంత పెద్ద టోర్నమెంట్ నిర్వహించడం ఇదే ప్రథమమన్నారు. ఇందుకు రిడ్జ్ స్కూల్ వేదిక కావడం ఎంతో విశేషమన్నారు. తాను రవీంద్ర పాఠశాల పూర్వపు విద్యార్థి అన్నారు. క్రమశిక్షణతో కూడిన ఈ విద్యాసంస్థలో చదువుకొని ఎంపీగా ఎదగడం నా అదృష్టమన్నారు. విద్య, క్రీడలు రెండు కళ్లు లాంటివని, దేనిని నిర్లక్ష్యంగా చేయకుండా రెండింటిలోనూ రాణించాలన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య మాట్లాడుతూ ఈ భారీ టోర్నమెంట్ నిర్వహించడానికి అవకాశం ఇచ్చిన సీబీఎస్ఈ బోర్డుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అంతకుముందు అతిథులు జాతీయ పతకాన్ని ఎగురవేసి క్రీడాకారుల గౌరవ వందనం స్వీకరించారు. రిడ్జ్ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.రవీంద్ర పాఠశా ల చైర్మన్ జివిఎం.మోహన్‌కుమార్, రిడ్జ్ పాఠశాల సీఈవో గోపినాథ్, డీఎస్‌డీవో భూపతిరావు, వివిధ ఫుట్‌బాల్ జట్ల కోచ్‌లు, మేనేజర్లు పాల్గొన్నారు.

## సమస్యల వలయంలో మేకడోనా గ్రామం..



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** పెద్దకడుబూరు మండల పరిధిలోని మేకడోనా గ్రామంలో రోడ్లు డ్రైనేజీ. సిమెంటు రోడ్లు తాగునీరు వంటి మౌలిక వసతులు లేక ప్రజలు ప్రతి నిత్యం సమస్యలతో సతమతం అవుతున్నామని గ్రామస్తులు తెలిపారు. ముఖ్యంగా గ్రామంలో సుమారుగా రెండు వేలకు పైగా జనాభా ఉందన్నారు. గ్రామానికి జలజీవన్ మిషన్ పథకం కిందరూ40 లక్షలతో40 వేలలీటర్ల సామర్థ్యం గల ఓహెచ్ఆర్ ట్యాంకు నిర్మాణం పనులు చేపట్టారు. అయితే ట్యాంకు నిర్మాణం ఇంకా పూర్తి కాలేదని తెలిపారు. గ్రామంలో తాగునీటి పైపులైన్లు పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. తాగునీటి కోసం ప్రజలు అల్లాడుతున్నారు. అలాగే గత వైసిపి ప్రభుత్వం హయాంలో వేసిన సిసి డ్రైనేజీ సిమెంట్ రోడ్లు అసంపూర్తిగానే ఉన్నాయి. మరుగు కాలువలో పేరుకొని పోయిన పూడికను చెత్తను. తొలగించిన ధాఖలాలు లేక పోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. మురుగు కాలువలో మురుగు నీరు నిల్వ ఉండటం వలన విపరీతంగా దోమలు వృద్ధి చెంది దోమకాటు వల్ల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని. దోమలు వల్ల మలేరియా డయేరియా టైఫాయిడ్ డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని అంటున్నారు. చివరి కాలనీలో విద్యుత్ దీపాలు వెలగక పోవడంతో రోడ్డుపైకి వృద్ధులు పిల్లలు రావాలన్న ఎక్కడ కుక్క కాటుకు. విషపురుగులు కాటుకు గురికావాల్సి వస్తుందోనని భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ సర్పంచ్. పంచాయతీ కార్యదర్శి జోక్యం చేసుకొని గ్రామంలో మౌలిక వసతులు కల్పించి చివరి కాలనీలో విద్యుత్ దీపాలు వెలిగించేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.





### మసీదులో కూడా పేద విద్యార్థులకు

## ఉచిత కంప్యూటర్ శిక్షణ హర్షణీయం

- **ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి**
- **నిర్వాహకులను అభినందించిన ఎమ్మెల్యే**

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** ఎక్కడైనా దర్గా, మసీదులలో ప్రార్థనలను చేస్తారు. కానీ ఆదోనిలో మాత్రం మసీదులలో కూడా పేద విద్యార్థులకు ఉచిత ఎడ్యుకేషన్, మంచి కార్యక్రమాలు చేయడం ఎంతో అభినందనీయం అని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. ఆదివారం పెద్ద పోస్ట్ ఆఫీస్ రోడ్డు వద్ద హజరత్ సయ్యద్ మీర్ మహమ్మద్ షా ఖాద్రీ దర్గా అండ్ మస్జీద్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంప్యూటర్ శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉచిత కంప్యూటర్ శిక్షణ శిబిరం నిర్వాహకులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో కంప్యూటర్, మొబైల్‌ఫోన్లు లేని జీవితాన్ని ఎవ్వరూ ఊహించుకోలేమన్నారు. సైన్సు, టెక్నాలజీ అంతలా ప్రపంచంలో విస్తరించి పోయిందని గుర్తు చేశారు. ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణ ద్వారా నిరుద్యోగ యువత, విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకుని ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఇటువంటి మంచి కార్యక్రమాల వల్ల ఎంతోమంది బడుగు బలహీన వర్గాలకు, నిరుపేద విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఆదోని నియోజకవర్గంలోని పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం స్వచ్ఛంద సేవా సంస్థలు మరిన్ని ముందుకు రావాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పిలుపునిచ్చారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఆయన సర్టిఫికెట్లను అందజేశారు. అంతకుమునుపు దర్గాలో మత పెద్దలతో కలిసి ఎమ్మెల్యే ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, రామచంద్రప్ప, ఫకృద్దీన్, శిక్షణ శిబిర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

# చదువుతోపాటు సామాజిక స్పృహ అవసరం: కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు



ఎంపీ బస్తిపాటి నాగరాజును సన్మానిస్తున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్:** విద్యార్థులకు చదువుతోపాటు సామాజిక స్పృహ అవసరమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అనానరు. నగరంలోని శ్రీలక్ష్మి పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఫుడ్‌కార్నివాల్‌కు ఆయన ముఖ్యఅతిధి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత బయటకు వస్తుందన్నారు. ఫుడ్‌కార్నివాల్‌లో విద్యార్థులు తయారు చేసిన రుచులను ఎంపీ రుచి అభినందించారు. అనంతరం శ్రీలక్ష్మి పాఠశాల యాజమాన్యం ఎంపీ బస్తిపాటి నాగరాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి విద్యాసంస్థల అధినేత శేషన్న, అరుణశ్రీ, శ్రీలక్ష్మి పాఠశాల హెచ్‌ఎం మాధవిలత, కో–ఆర్డినేటర్లు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత పేదల కోసమే ఉచిత వైద్యం



రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** గ్రామీణ ప్రాంత పేదల కోసమే పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కార్పొరేట్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని నంద్యాల శ్రీ గురురాఘ వేంద్ర బ్యాంకు కోచింగ్, డైరెక్టర్ మౌలాలిరెడ్డి అన్నారు. సంజామల మండలం మంగంపల్లె గ్రామంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్య శాలలో ఉచిత మెగా వైద్య శిబిరం పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 48వ ఉచిత వైద్య శిబిరంలో విజయవంతంగా ముగిసింది. శిబిరంలో పాల్గొన్న రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల, కర్నూలు పట్టణానికి చెందిన అనుభవం గల వైద్యులతో వైద్య శిబిరంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయిస్తున్నామన్నారు. ఈశిబిరంలో 1400మంది రోగులు పాల్గొనగా ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు వివరించారు. షేక్షావలిరెడ్డి మాట్లాడుతూ మా అబ్బ జ్ఞాపకార్థం పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ పేరున మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. 48వ వైద్య శిబిరాన్ని మంగంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్నామని చెప్పారు. డాక్టర్ దస్తగిరిరెడ్డి తనసొంత ఊరికి మేలు చేయాలన్న లక్ష్యంతో నంద్యాలలో స్థిరపడినా ఈ గ్రామ ప్రజలకు సేవ చేస్తున్నానని గుర్తు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగరు, మెకాళ్ళ నొప్పులు, కంటివ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాదులు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులు, చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన వ్యాధులతో అనేక రకాల వ్యాధులకు ఉచిత వైద్యం అంది స్తున్నట్లు తెలిపారు. అనంతరం రోగులకు ఉచిత అన్నదానం ప్రారంభించారు.



రోగులకు ఉచితంగా అన్నదానం ప్రారంభిస్తున్న మౌలాలిరెడ్డి

# గురూజీ రామశేషయ్య సేవలు మరువలేనివి – బి.సి రాజారెడ్డి

– వైభవంగా హట్టిమునిస్వామి 44వ ఆరాధన మహోత్సవం



రామశేషయ్యను సత్కరిస్తున్న దృశ్యం

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** అధ్యాత్మిక ప్రవచనాల్లో ఘనాపాటి రామశేషయ్య అని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి అన్నారు. బనగానపల్లె పట్టణశివారులోనిరవ్వలకొండ హట్టిమునిస్వామి 44వ ఆరాధన మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఆరాధన సందర్భంగా 25సంవత్సరాల నుంచి అధ్యాత్మిక ప్రవచనాలు బోధిస్తున్నందుకుగాను గురూజి రామశేషయ్యను మధుర ప్రవచన కోకిల బిరుదుతో సత్కరించి రజత కంకణ ధారణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి.సి రాజారెడ్డి హాజరై ప్రసంగించారు. అధ్యాత్మిక కార్యక్రమాల్లో రా మశేషయ్య సేవలు మరువలేనివని అందరినీ భక్తిమార్గంలో నడిపిస్తున్న గురూజి రామశేషయ్య గారికి మధుర ప్రవచన కోకిల బిరుదుతో సత్కరించి రజత కంకణధారణ చేయడం శుభపరిణామమన్నారు. రామశేషయ్య గారితో తమ కుటుంబానికి 35 సంవత్సరాల అనుబంధం ఉందన్నారు. అధ్యాత్మిక ప్రసంగాలతోపాటు భక్తిప్రవచనాల్లో సారాంశాన్ని ముక్కుసూటిగా క్లుప్తంగా చెప్పడంలో రామశేషయ్య దిట్ట అన్నారు. దొంతా వెంకటేశ్వర్లు ఆస్థులు పోగొట్టుకొని అష్టకష్టాలను ఓర్చుకొని అధ్యాత్మిక బాటలో నడుస్తుండటం అభినందనీయమన్నారు. ప్రస్తుత ఆధునిక యుగంలో అందరూ పరుగుల జీవితాన్ని ఆశిస్తున్నారని ప్రతి ఒక్కరూ అధ్యాత్మిక కార్యక్రమాలకు కొంత సమయం కేటాయించాల్సిన సమయం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మంగారి మఠం అచ్చల ఆశ్రమం విరాజనందస్వాముల వారు ఎ.వి.ఎస్ శర్మ, వై.వి.ఎస్ నారాయణ రెడ్డి, ఎన్.ఎం.డి వెంకటరమణ మూర్తి తదితరులు హాజరయ్యారు.

# మధు హాస్పిటల్ ఆధ్వర్యంలో గుండె సంరక్షణపై ప్రజలకు అవగాహన

- **150మందికి పైగా పేద రోగులకు ఉచిత గుండె వైద్య పరీక్షలు**
- **ఆదోనిలో ఘనంగా వరల్డ్ హార్ట్ డే వేడుకలు**

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** మధు హాస్పిటల్ ఆధ్వర్యంలో 'వరల్డ్ హార్ట్ డే' (ప్రపంచ హృదయ దినోత్సవం)వేడుకలను ఆదివారం ఆదోని పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక భీమాస్ సర్కిల్, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్, ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాలలో.. సామాన్యులకు సులభంగా అర్థమయ్యేవిధంగా మధు హాస్పిటల్ వారి వైద్యబృందం చక్కని సాంస్కృతిక నృత్యాలతో గుండె సంరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం 'వరల్డ్ హార్ట్ డే' సందర్భాన్ని పురస్కరించుకొని 'టేక్ కేర్ ఆఫ్ యువర్ హార్ట్' అనే నినాదంతో మధు హాస్పిటల్ వారి ఆద్వర్యంలో నిర్వహించిన ఉచిత గుండె వైద్య సేవలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. దాదాపు 150మందికి పైగా ఈ ఉచిత వైద్య పరీక్షలను వినియోగించుకున్నారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ విశ్వనాథ్ రోగులకు ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ, టుడి ఎకో పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా మధు హాస్పిటల్‌కు సంబంధించిన వైద్య నిపుణులు గుండె వ్యాధుల పట్ల ప్రజలకు పలు సూచనలు చేశారు. ప్రస్తుతం గుండె జబ్బులున్నవారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. గుండెల్లో నొప్పి అనిపించిన వెంటనే దగ్గరలోని వైద్యున్ని సంప్ర దించాలి.ప్రతి ఒక్కరూ గుండెను ఆరోగ్యంగా చూసుకోవడం, వ్యాధి రాకుండా అవగాహన పెంచుకోవడం ఎంతో ముఖ్యం. ఆరోగ్యకర మైన ఆహారం, శరీరానికి అనువైన వ్యాయామం, దురలవాట్లకు దూరంగా ఉండటం గుండె ఆరోగ్యాన్ని పెంచుతాయన్నారు.




మధు హాస్పిటల్ వైద్య సిబ్బంది భీమాస్ సర్కిల్లో సీపీఆర్ గురించి అవగాహన

# రాష్ట్రంలో అల్లకల్లోలం సృష్టించాలన్నదే జగన్ ఆలోచన

**– టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర**



మాట్లాడుతున్న నంద్యాల నాగేంద్ర

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో అల్లకొల్లలం సృష్టించడమే జగన్ ఆలోచన అని టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల నాగేంద్ర అన్నారు. డిక్లరేషన్ పై సైన్ చేయడం ఇష్టం లేని జగన్ తిరుపతి పర్యటనను రద్దు చేసుకొని చంద్రబాబు అడ్డంకులు సృష్టించారని నిందలు వేయడం అవివేకమన్నారు. ఇదేం హిందూ మతం,ఇదేమి దేశం అని జగన్ మాట్లాడటం దారుణమన్నారు. హిందూ అంటే జీవన విధానమని, ఎస్సీ, ఎస్టీల గురించి మాట్లాడే హక్కు జగన్‌కు లేదన్నారు. మాస్క్ అడిగినందుకు డా. సుధాకర్‌ను హత్య చేయడం, దళిత డ్రైవర్‌ను హత్య చేసి డోర్ డెలవరీ చేయడం వైసీపీ నాయకులకే చెందిందన్నారు. అప్పట్లో దళితుల పట్ల ఎంత దారుణంగా వ్యవహరించారో అందరికి గుర్తుందన్నారు. ప్రజలు ఎన్నికల్లో 11 సీట్లకు పరిమితం చేసినా అతని ప్రవర్తనలో మార్పు లేదన్నారు. జగన్ ప్రవర్తనలో మార్పు రాకుంటే రాజకీయ భవిష్యత్తు శూన్యమని వైసీపీకి సమాధి కట్టే రోజు ముందుందన్నారు.

# లీకేజీ అవుతున్న త్రాగునీటి పైపులైన్..

**-కలుషితం అవుతున్న త్రాగునీరు.. - ప్రధాన రోడ్డు జలమడుగు..**



**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పెద్దకడు బూరు గ్రామంలో ప్రధాన రహదారి వెంబడి వేసిన త్రాగునీటి పైపులైన్లు ప్రతి నిత్యం లీకేజీలు కావడం వల్ల రోడ్డంత జలమడుగువుతోం ది. దీంతో రోడ్డు బురదమ యమై ప్రజలకు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేకాకుండా వాహ నదారులు పలు ఇక్కట్లు పడుతున్నారు. పైపులైను లీకేజీ కారణంగా తాగు నీరంత కలుషి తమై ప్రజలురోగాలబారిన పడుతు న్నారు. అధికా రులు పర్యవేక్షణ లేకపోవడం వలనే తాగునీరు రోడ్డు పై చేరుతున్నాయి. అయితే ఈ పైపులైన్లు గత35సంవత్సరాల క్రితం వేసినట్లు గ్రామ ఆస్తులు తెలిపారు. గ్రామంలో తాగు నీటి పైపులైన్లు తోలగించి వాటి స్థానంలో కొత్తవి పైపులైన్లు వేసి ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించేందుకు చర్య లు తీసుకోవాలని పలువురు గ్రామస్తులు అధికారులు. ప్రజాప్రతినిధులను కోరుతున్నారు.

# ముగిసిన జాతీయస్థాయి స్ప్రింగ్ ఫెస్ట్ 2కె 24



విద్యార్థినీవిద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తున్న హేమంత్‌రెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో శనివారం ప్రారంభమైన స్ప్రింగ్ ఫెస్ట్ 2కె24 జాతీయస్థాయి అండర్ గ్రాడ్యు యేట్ ఫెస్ట్ ఆదివారం ముగిసినట్లు చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో విద్యాసంస్థల సెక్రట రీ విజయకుమారి, కళాశాల డైరెక్టర్ హేమంత్‌రెడ్డి, ఎస్టేట్ మేనేజర్ ప్రగతిరె డ్డి, కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బయ్య, స్ప్రింగ్ ఫెస్ట్ కన్వీనర్ ఇంతియాజ్ అహమ్మద్, శ్రావణికు మారి, వివిధ కళాశాలల నుంచి వచ్చిన విద్యార్థులు పాల్గొన్నారు. స్ప్రింగ్ ఫస్ట్ 2కె 24 కన్వీనర్ మాట్లాడుతూ సదరు ఫెస్ట్‌లో మొత్తం 5 విభాగాలలో ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ ఈవెంట్ లో వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు పాల్గొని వారి ప్రతిభను కనబరిచారు. హేమంత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి వివిధ ఈవెంట్స్‌లలో పాల్గొనం వల్ల తమ సృజనాత్మక శక్తిని, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోగలరని, ఆ నైపుణ్యాల వలన జీవితంలో చాలా సాధించవచ్చని తెలిపారు. స్ప్రింగ్ ఫెస్ట్‌లోని వివిధ ఈవెంట్‌లలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులుకు సాయంత్రం జరిగిన ముగింపు వేడుకలలో జ్ఞాపికలతో పాటు నగదు బహుమతులు ప్రధానం చేశారు.

## ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన పులిరంగారెడ్డి

**తుగ్గలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నుసనారాళ్ల గ్రామా నికి చెందిన మాజీ సర్పంచ్, టీడీపీ నేత పులి రంగారెడ్డి ఆదివారం ఏపీ సీడ్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డిని మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువ, పూల మాలతో ఘనంగా సత్కరించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో తమ గ్రామం డోన్ నియోజకవర్గంలో ఉండేదని, ఆ సమయంలో మన్నె సుబ్బారెడ్డితో కలిసి ఒకే పార్టీలో కలిసి పనిచేశామన్నారు. ప్రస్తుతం రైతాంగాన్ని ఆదుకునేందుకు నాణ్యమైన సీడ్స్‌ను రాయితీపై రైతులకు అందివ్వాలని కోరినట్లు తెలిపారు.



APPSC,TGPSC, DSC, SSC, RRB, POLICE and Other Competitive Exams

# కరెంట్ అఫైర్స్

2024 ROUND UP MARCH

(గత వారం తరువాయి...)

**83. ఇటీవల వార్తలలో కనిపించిన అభివృద్ధి చెందుతున్న దేశాల వాణిజ్య పథకం (DCTS) ఏ దేశంతో అనుబంధించబడింది?**
A. UK B. USA
C. భారతదేశం D. మలేషియా

**84. మిషన్ 414 ప్రచారం, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఏ రాష్ట్రంలో ప్రారంభించబడింది?**
A. ఉత్తర ప్రదేశ్ B. హిమాచల్ ప్రదేశ్
C. రాజస్థాన్ D. తమిళనాడు

**85. E-క్రాప్, క్రాప్ సిమ్యులేషన్ మోడల్-ఆధారిత పరికరం, కింది వాటిలో ఏ సంస్థ ద్వారా అభివృద్ధి చేయబడింది?**
A. సెంట్రల్ ప్లాంటేషన్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, కాసర్గోడ్
B. సెంట్రల్ ట్యూబర్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, కేరళ
C. సెంట్రల్ ఐలాండ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, పోర్ట్ బ్లెయిర్
D.నేషనల్ రైస్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్, కటక్

**86. ఇటీవల, జాతీయ మహిళా కమిషన్ మానవ అక్రమ రవాణాను నియంత్రించేందుకు ఏ భద్రతా దళంతో ఎంఓయూపై సంతకం చేసింది?**
A. సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్స్
B. సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్
C. రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్
D. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్

**87. వరల్డ్ హ్యాపీనెస్ రిపోర్ట్ 2024లో భారతదేశం ర్యాంక్ ఎంత?**
A. 125 B. 126 C. 127 D. 128

**88. ఇటీవల వార్తలలో చూసిన స్టేట్ ఆఫ్ గ్లోబల్ క్లైమేట్ రిపోర్ట్, ఏ సంస్థ ద్వారా విడుదల చేయబడింది?**
A. అంతర్జాతీయ కార్మిక సంస్థ
B. ప్రపంచ వాతావరణ సంస్థ
C. ప్రపంచ ఆరోగ్య సంస్థ
D. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం

**89. ఇటీవల, రష్యాలో భారత రాయబారిగా ఎవరు నియమితులయ్యారు?**
A. సౌరభ్ కుమార్ B. వినయ్ కుమార్
C. అమల్ కుమార్ గోస్వామి D. వెంకటేష్ వర్మ

**90. ఇటీవల వార్తల్లో చూసిన వాల్మీకి టైగర్ రిజర్వ్ (VTR) ఏ రాష్ట్రంలో ఉంది?**
A. బీహార్ B. మధ్యప్రదేశ్
C. గుజరాత్ D. ఒడిషా

**91. ఇటీవల, ఏ దేశానికి చెందిన కాస్ట్ అల్యూమినియం అల్లాయ్ వీల్స్పై యాంటీ డంపింగ్ డ్యూటీని విధించాలని ప్రభుత్వం నిర్ణయించింది?**
A. చైనా B. రష్యా
C. మలేషియా D. ఇరాన్

**92. ఇటీవల తన రాజీనామాను ప్రకటించిన లియో వరద్కర్ ఏ దేశానికి ప్రధానమంత్రిగా ఉన్నారు?**
A. ఇండోనేషియా B. స్వీడన్
C. పోలాండ్ D. ఐర్లాండ్

**93. ఇటీవల, నార్త్ ఈస్ట్ గేమ్స్ 2024 యొక్క 3వ ఎడిషన్ ఎక్కడ ప్రారంభమైంది?**
A. నాగాలాండ్ B. అస్సాం
C. అరుణాచల్ ప్రదేశ్ D. మిజోరం

**94. ఇటీవల, 4వ షాంఘై కార్పొరేషన్ ఆర్గనైజేషన్ (SCO) స్టార్టప్ ఫోరమ్ ఎక్కడ నిర్వహించబడింది?**
A. చెన్నై B. న్యూఢిల్లీ
C. బెంగళూరు D. హైదరాబాద్

**95. ప్రతి సంవత్సరం ఏ రోజును జాతి వివక్ష నిర్మూలన కోసంఅంతర్జాతీయ దినోత్సవంగా జరుపు కుంటారు?**
A. 20 మార్చి B. 21మార్చి
C. 22 మార్చి D. 23మార్చి

**96. హైతీ నుండి భారతీయ పౌరులను తరలించడానికి భారతదేశం ఇటీవల ప్రారంభించిన ఆపరేషన్ పేరు ఏమిటి?**
A. ఆపరేషన్ మేఘదూత్ B. ఆపరేషన్ శక్తి
C. ఆపరేషన్ రాహత్ D. ఆపరేషన్ ఇంద్రావతి

**97. ఇటీవల, డిస్పోజబుల్ ఇ-సిగరెట్లు లేదా వేప్లపై నిషేధాన్ని ఏ దేశం ప్రకటించింది?**
A. ఆస్ట్రేలియా B. న్యూజిలాండ్
C. పోలాండ్ D. ఇండోనేషియా

**98. ఆర్డర్ ఆఫ్ ద డ్రక్ గ్యాల్పో అవార్డు, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ దేశానికి చెందిన అత్యున్నత పౌర పురస్కారం?**
A. భూటాన్ B. నేపాల్
C. మయన్మార్ D. బంగ్లాదేశ్

**99. IMT ట్రైలేటరల్ ఎక్సర్సైజ్, ఇటీవల వార్తలలో, కింది దేశాలలో ఏ దేశం మధ్య నిర్వహించబడింది?**
A. భారతదేశం, మలేషియా మరియు టర్కీ
B. భారతదేశం, మొజాంబిక్ మరియు టాంజానియా
C. ఇరాన్, మయన్మార్ మరియు థాయిలాండ్
D. ఐర్లాండ్, మాల్టా మరియు తుర్క్మెనిస్తాన్

**100. ఇటీవల, ఐటీ రూల్స్ 2021 కింద PIB యొక్క ఫాక్ట్ చెక్ యూనిట్ (FCU)కి ఏ మంత్రిత్వ శాఖ నోటిఫై చేసింది?**
A. వాణిజ్యం మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ
B. కమ్యూనికేషన్స్ మంత్రిత్వ శాఖ
C. ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ
D. సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ

**101. ఇటీవల వార్తల్లో చూసిన దాచిగామ్ నేషనల్ పార్క్ ఏ రాష్ట్రం/UTలో ఉంది?**
A. జమ్మూ మరియు కాశ్మీర్ B. మధ్యప్రదేశ్
C. రాజస్థాన్ D. గుజరాత్

**102. ఇటీవల వార్తల్లో కనిపించే గులాల్ గోటా ఏ నగరం యొక్క సాంప్రదాయ పండుగ?**
A. జైపూర్, రాజస్థాన్ B. ఉజ్జయిని, మధ్యప్రదేశ్
C. మధుర, ఉత్తరప్రదేశ్ D. సూరత్, గుజరాత్

**103. భారతదేశం మరియు మౌరిటానియా మధ్య మొదటి విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు ఎక్కడ నిర్వహించబడ్డాయి?**
A. న్యూఢిల్లీ B. నౌదిబౌ
C. నౌక్చోట్ D. చెన్నై

**104. ఆస్ట్రేలియా యొక్క SSN-AUKUS సబ్మెరైన్లను నిర్మించడానికి కింది దేశాలలో ఏ దేశం ఇటీవల కొత్త ఒప్పందంపై సంతకం చేసింది?**
A. ఉక్రెయిన్, ఫ్రాన్స్ మరియు జర్మనీ
B. US, UK మరియు ఆస్ట్రేలియా
C. భారతదేశం, US మరియు చైనా
D. రష్యా, ఆస్ట్రేలియా మరియు మలేషియా

**105. పంది నుండి జీవించి ఉన్న మానవునికి జన్యుపరంగా మార్పు చెందిన కిడ్నీని మొట్ట మొదటిసారిగా మార్పిడి చేసిన దేశం ఏది?**
A. US B. UK
C. భారతదేశం D. రష్యా

**106. ఏటూరునాగారం వన్యప్రాణుల అభయారణ్యం ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ రాష్ట్రంలో ఉంది?**
A. తెలంగాణ B. తమిళనాడు
C. గుజరాత్ D. కర్ణాటక

**107. నీటి సంక్షోభం కారణంగా ఇటీవల వార్తల్లో కనిపించే క్యూట్జో సినెగాస్ ప్రాంతం ఏ దేశంలో ఉంది?**
A. కెనడా B. మెక్సికో
C. క్యూబా D. బహామాస్

**108. ఇటీవల, 85 ఏళ్లు పైబడిన వ్యక్తులు మరియు 40% ఉన్న దివ్యాంగుల కోసం సులభంగా ఓటు వేసేందుకు భారత ఎన్నికల సంఘం ఏ యాప్ను ప్రారంభించింది?**
A. Madad B. సంకల్ప్ యాప్
C. సక్షం యాప్ D. కవాచ్ యాప్

**109. ఇటీవల వార్తల్లో చూసిన స్మార్ట్ మీటర్ నేషనల్ ప్రోగ్రామ్ (SMNP) యొక్క ప్రాథమిక లక్ష్యం ఏమిటి?**
A. భారతదేశం యొక్క 25 కోట్ల సాంప్రదాయ మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లతో
B. నీటి పంపిణీ సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి
C. పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించదానికి
D. పవర్ ప్లాంట్ల నుండి కాలుష్యాన్ని తగ్గించడానికి

**110. ఇటీవల, 148వ ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ సమావేశం ఎక్కడ జరిగింది?**
A. పారిస్, ఫ్రాన్స్
B. వాషింగ్టన్ DC, యునైటెడ్ స్టేట్స్
C. జెనీవా, స్విట్జర్లాండ్ D. వియన్నా, ఆస్ట్రియా

**111. ఇండియా ఎంప్లాయ్మెంట్ రిపోర్ట్ 2024, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఏ సంస్థ విడుదల చేసింది?**
A. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ & ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ డెవలప్మెంట్
B. ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్
C. వాణిజ్యం మరియు అభివృద్ధిపై ఐక్యరాజ్యసమితి సమావేశం
D. ప్రపంచ ఆరోగ్య సంస్థ

**112. ఇటీవల, మయన్మార్లో భారత కొత్త రాయబారిగా ఎవరు నియమితులయ్యారు?**
A. వినయ్ కుమార్ B. అభయ్ ఠాకూర్
C. వినయ్ మోహన్ క్వాత్రా D. పవన్ కపూర్

**113. ఏబెల్ ప్రైజ్ 2024ని ఎవరు గెలుచుకున్నారు, దీనిని కొన్నిసార్లు గణితశాస్త్రంలో నోబెల్ ప్రైజ్ అని పిలుస్తారు?**
A. Avi Wigderson B. లూయిస్ A. కాఫరెల్లి
C. మిచెల్ తలగ్రాండ్ D. లాస్లో లోవాస్జ్

**114. ప్రపంచ కబడ్డీ దినోత్సవం 2024 నాడు, 128 మంది క్రీడాకారులు పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సృష్టించి చరిత్ర సృష్టించిన దేశం ఏది?**
A. భారతదేశం B. జపాన్
C. మలేషియా D. బంగ్లాదేశ్

**115. ఇటీవల, ఏ IIT విజయవంతంగా స్వైన్ ఫీవర్ వ్యాక్సిన్ టెక్నాలజీని వ్యాక్సిన్ తయారీ కంపెనీ అయిన బయోమెడ్ ప్రైవేటికి బదిలీ చేసింది?**
A. IIT గౌహతి B. IIT MADRAS
C. IIT కాన్పూర్ D. IIT రూర్కీ

**116. ముష్క్ బుదిజీ, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఇది ఏ పంటకు చెందిన దేశీయ రకం?**
A. బియ్యం B. గోధుమ
B. మొక్కజొన్న D. జోవర్

**117. అఫానసీ నికితిన్ సీమౌంట్, ఇటీవల వార్తల్లో కనిపించింది, ఏ సముద్రంలో ఉంది?**
A. పసిఫిక్ మహాసముద్రం
B. హిందూ మహాసముద్రం
C. అట్లాంటిక్ మహాసముద్రం
D. ఆర్కిటిక్ మహాసముద్రం

**118. ఇటీవల, G-20 రెండవ ఎంప్లాయ్మెంట్ వర్కింగ్ గ్రూప్ (EWG) సమావేశాన్ని ఏ దేశం నిర్వహించింది?**
A. బ్రెజిల్ B. చైనా
C. దక్షిణాఫ్రికా D. భారతదేశం

**119. ఇటీవల, మొదటి న్యూక్లియర్ ఎనర్జీ సమ్మిట్ ఎక్కడ**
A. న్యూఢిల్లీ B. బ్రస్సెల్స్
C. మాస్కో D. బీజింగ్

**120. ఇటీవల, కళ్యాణ చాళుక్య రాజవంశానికి చెందిన 900 సంవత్సరాల నాటి కన్నడ శాసనం ఏ రాష్ట్రంలో కనుగొనబడింది?**
A. తెలంగాణ B. మధ్యప్రదేశ్
C. కర్ణాటక D. మహారాష్ట్ర


**121. ఇటీవల, ప్రపంచంలోని మొట్టమొదటి ఓం ఆకారంలో ఉన్న దేవాలయం ఎక్కడ ప్రారంభించబడింది?**
A. రాజస్థాన్ B. గుజరాత్
C. ఉత్తరాఖండ్ D. ఉత్తర ప్రదేశ్

**122. టాంటాలమ్ అనే అరుదైన లోహం ఇటీవల ఏ నదిలో కనుగొనబడింది?**
A. గోమతి B. సట్లెజ్
C. కావేరి D. గోదావరి


**123. ఇటీవల వార్తల్లోని సికాడాస్ అంటే ఏమిటి?**
A. ధ్వని ఉత్పత్తి చేసే కీటకాలు
B. పురాతన నీటిపారుదల సాంకేతికత
C. కొత్తగా కనుగొనబడిన సాలీడు జాతులు
D. ఇన్వాసివ్ ప్లాంట్

**124. ఇటీవల, ఏ సంస్థ కోవినెట్ అనే కరోనావైరస్ కోసం కొత్త నెట్వర్క్ను ప్రారంభించింది?**
A. ప్రపంచ బ్యాంకు B. WHO
C. WTO D. UNICEF

**125 .ఇటీవల, ఇస్రో ప్రొపల్షన్ బెడ్లో కలాం-250 ఏ అంతరిక్ష సంస్థవిజయవంతంగా ప్రయోగించింది?**
A. బెల్లాట్రిక్స్ ఏరోస్పేస్ B. అగ్నికుల్ కాస్మోస్
C. స్కైరూట్ ఏరోస్పేస్ D. కావా స్పేస్




| జవాబులు : | 83)A | 84)B | 85)C | |
|---|---|---|---|---|
| 86)C | 87)B | 88)B | 89)B | 90)A |
| 91)A | 92)D | 93)A | 94)B | 95)B |
| 96)D | 97)B | 98)A | 99)B | 100)C |
| 101)A | 102)A | 103)C | 104)B | 105)A |
| 106)A | 107)B | 108)C | 109)B | 110)C |
| 111)B | 112)B | 113)C | 114)A | 115)A |
| 116)A | 117)B | 118)A | 119)B | 120)A |
| 121)A | 122)B | 123)A | | |
| 124)B | 125)C | | | |



**Dr. P. Harish,**
Director
**Perfect Academy, Hyderabad.**



# 'ఒకే దేశం...ఒకే ఎన్నిక...'

**'ఒకే దేశం-ఒకే ఎన్నిక'పై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. త్వరలో జరుగనున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఇందుకు సంబంధించిన బిల్‌ను కేంద్రం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టబోతున్నది. దేశంలో తరుచుగా వస్తున్న ఎన్నికల నిర్వహణను నివారించటం, లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల సమయాన్ని, వ్యయాన్ని తగ్గించటం జమిలి ఎన్నికల ఉద్దేశం. ప్రతిపక్షాలు మాత్రం జమిలి ఎన్నికలు అప్రజాస్వామికం, సమాఖ్య స్ఫూర్తికి వ్యతిరేకం అని నిరసిస్తున్నాయి. ఈనేపథ్యంలో జమిలి ఎన్నికల లాభనష్టాలు, సాధ్యాసాధ్యాలు, అమలులో సమస్యలను తెలుసుకుందాం....**

**జమిలి ఎన్నికలు అంటే ...**

పార్లమెంటుతో పాటు అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించడాన్ని జమిలి ఎన్నికలు అంటారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక నినాదంతో కేంద్రప్రభుత్వం జమిలి ఎన్నికలను నిర్వహించాలని భావిస్తోంది. కోవింద్ కమిటీ నివేదికలో మొదట దశలో కేంద్ర రాష్ట్రాలకు, రెండవ దశలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని సాఫార్సు చేసింది. మొదటసారి జరిగే ఎన్నికల తరువాత లోక్‌సభ సమావేశమయ్యే తేదీని అపాయింటెడ్ డేగా గుర్తిస్తారు. తరువాత ఏర్పడే మిగతా అన్ని సభలకు అపాయింటెడ్ డే ఆధారంగా కాల పరిమితి నిర్ణయిస్తారు.

**1967 వరకు జమిలి ఎన్నికలే ...**

జమిలి ఎన్నికలు భారత చరిత్రలో కొత్తేమీ కాదు. 1951-1952లో లోక్‌సభ, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో మొట్టమొదటి సాధారణ ఎన్నికలను నిర్వహించారు. ఆ తర్వాత కూడా ఈ విధానం 1967 వరకు కొనసాగింది. కాల క్రమేణా చాలా రాష్ట్రాల్లో ఎన్నికలు వేర్వేరుగా జరుగు తున్నాయి.

**లా కమిషన్ జమిలి ఎన్నికలపై ముసాయిదా...**

2018 ఆగస్టులో లా కమిషన్ ఆఫ్ ఇండియా జమిలి ఎన్నికలపై ఒక ముసాయిదా నివేదికను విడుదల చేసింది. జమిలి ఎన్నికలకు రాజ్యాంగం, 1951 ప్రజా ప్రతినిధుల చట్టం, లోక్‌సభ, అసెంబ్లీల విధి విధానాల్లో సవరణలు అవసరమని కమిషన్ సూచించింది. కనీసం 50 శాతం రాష్ట్రాలు ఈ ప్రతిపాదనను ఆమోదించాలని కూడా సిఫారసు చేసింది. ఇన్ని సవాళ్లు ఉన్నప్పటికీ, కమిషన్ అనేక ప్రయోజనాలను కూడా గుర్తించింది.

జమిలి ఎన్నికలు జరగాలంటే దాదాపు 18 రాజ్యాంగ సవరణలు, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదని కోవింద్ కమిటీ నివేదికలో స్పష్టం చేసింది. ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 356, ఆర్టికల్ 324, ఆర్టికల్ 83(2), ఆర్టికల్ 172(1), ఆర్టికల్ 83కు సంబంధించి పలు సవరణలు అవసరం.

**జమిలి ఎన్నికలు - ప్రయోజనాలు**

ఎన్నికల ఖర్చు ఆదా, పరిపాలనా సౌలభ్యం, సకాలంలో పాలసీ అమలు, నిరంతరం ఎన్నికల ప్రచారం కంటే అభివృద్ధిపై దృష్టి పెట్టడం లాంటి ప్రయోజనాలను లా కమిషన్ ఆఫ్ ఇండియా గుర్తించింది.

**ఓటరుకు సౌలభ్యం**

- లోక్‌సభ, అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే ఓటరు ఒకేరోజు అన్ని ఎన్నికల్లో పాల్గొనడానికి వీలవుతుంది. జమిలి ఎన్నికల వల్ల లాభాలను తెలుసుకుందాం...

**అభివృద్ధిపై దృష్టి సారించవచ్చు**

- ఒక్కో రాష్ట్ర అసెంబ్లీకి సగటున 2 నెలల పాటు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుంది ఎన్నికల సమయంలో ప్రవర్తనా నియమావళి అమల్లో ఉండటం వల్ల సాధారణ పరిపాలన కార్యకలాపాలు మినహాయిస్తే ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు కొంతకాలం స్తంభించిపోతాయి. జమిలి ఎన్నికలతో అభివృద్ధిపై దృష్టి సారించవచ్చు.

**ఎన్నికల ఖర్చు ఆదా అవుతుంది**

- కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ ఎన్నికల భారాన్ని 100%, అసెంబ్లీల ఎన్నికల భారాన్ని 50% భరించాలి. రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ ఎన్నికల భారాన్ని 50%, స్థానిక సంస్థల ఎన్నికల భారాన్ని 100% భరించాలి. లోక్ సభ ఎన్నికలకు దాదాపు రూ.4వేల కోట్లకు పైగా ఖర్చవుతుంది. పెద్దరాష్ట్రాల ఎన్నికలకు ఒక్కోదానికి సగటున రూ.300 కోట్లు అవుతుంది. అదే ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే ఈ ఖర్చును తగ్గించు కోవచ్చు.



**మానవ వనరులు ఆదా అవుతాయి**

- ఎన్నికల నిర్వహణ అన్నది అత్యంత సంక్లిష్టమైన ప్రక్రియ. ఇందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం టీచర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, సాయుధ బలగాలు, పోలీసులు, హెూంగార్డుల సాయం తీసుకోవాలి. ఒకేసారి ఎన్నికల నిర్వహణ వల్ల మానవ వనరులు ఆదా అవుతాయి.
- ప్రస్తుతం ఎప్పుడూ ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతుండటం వల్ల రాజకీయ పార్టీలు నిరంతరం ప్రచార కార్యక్రమాల్లో మునిగి ఉంటున్నాయి.
- రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని హ్రస్వదృష్టితో కూడిన ప్రజాకర్షక విధానా లకే మొగ్గు చూపుతాయి. ప్రజలకు దీర్ఘకాలంలో మేలుచేసే సంస్కరణల జోలికి పోవు. దీనివల్ల అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడతాయి.

**ప్రతికూలతలు**

జమిలి ఎన్నికల వల్ల అనేక నష్టాలు లేదా ప్రతికూలతలు ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి..

**సమాఖ్య స్ఫూర్తికి సవాలు**

- జమిలి ఎన్నికలు సమాఖ్య స్ఫూర్తిని సవాలు చేస్తున్నవి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 1లో పేర్కొన్న విధంగా భారతదేశం యూనియన్ ఆఫ్ స్టేట్స్ అనే ఆలోచనకు ఇది పూర్తి విరుద్ధం. రాష్ట్ర స్వయం ప్రతిపత్తిని, జాతీయ సమైక్యత మధ్య వచ్చే ఉద్రిక్తతలు ఈ అంశంలో ప్రధానమైనవి.

**రాష్ట్రాల సమస్యలకు ప్రాధాన్యం తగ్గుతుంది**

- దీనివల్ల రాష్ట్రాల సమస్యలు చర్చకు వచ్చే అవకాశం లేకుండా పోతుంది. ఎన్నికల ప్రచారమంతా జాతీయ సమస్యలమీదే సాగుతుంది.జమిలి ఎన్నికల నేపథ్యంలో జాతీయ సమస్య లు ప్రధానమై రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని తగ్గిస్తాయి.

**స్థానిక సమస్యలకు చోటుండదు**

- దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే జాతీయ అంశాలే తప్ప స్థానిక సమస్యల ఊసుండదు. దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తోడు స్థానిక సంస్థల విధులు ప్రత్యేకంగా ఉంటాయి. గ్రామ స్తాయిలో కూడా వాతావరణం రాజకీయాలతో కలుషిత మౌతుంది. ప్రస్తుతం స్థానిక సంస్తలలో రాజకీయాలకన్నా వ్యక్తిత్వానికి ప్రాధాన్యం ఉంటోంది.

**రాజకీయ ప్రయోజనాలు**

- జమిలి ఎన్నికలను సమర్ధిస్తున్న, వ్యతిరేకిస్తున్న పార్టీలన్నీ తమ స్వప్రయోజనాల దృష్ట్యా అనుకూలం గానో, వ్యతిరేకంగానో వాదిస్తున్నాయి.

**ద్రవ్యోల్బణం పెరుగుతుంది.**

- ఎన్నికల సమయంలో వచ్చే వేలకోట్ల రూపాయల వల్ల ద్రవ్యోల్బణం పెరుగుతుంది. 2009 ఎన్నికల్లో ప్రభుత్వ ఖజానాకు 1115 కోట్ల రూపాయలు ఖర్చు అయితే 2014న 3970 కోట్లయింది.

**ఎన్నికల ఖర్చు అంత భారమేమీ కాదు.**

- ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన భారతదేశానికి ఎన్నికల ఖర్చు అంత భారమేమీ కాదు.

**భారతదేశ పరిస్తితులకు తగదు**

- ప్రపంచంలో కేవలం 3 దేశాల్లోనే (బెల్జియం, స్వీడన్, దక్షిణాఫ్రికా) జమిలి ఎన్నికలు జరుగుతున్నాయి. అవి భారతదేశమంత సువిశాల దేశాలు కావు.

**ఎన్నికల కోడ్ సాధారణ పాలనకు ఆటంకం కాదు.**

- పాలన స్థంభిస్తుందనడం కూడా సరికాదు. ఎన్నికల కోడ్ ప్రజాకర్షక పథకాలకే కానీ సాధారణ పాలనకు ఆటంకం కాదు.
- రాష్ట్రాలు తమ ఎన్నికల షెడ్యూల్‌పై నియంత్రణను కోల్పోతాయి.
- దేశప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల నుండి దృష్టి మళ్ళించే ప్రయత్నం. దీనివల్ల ఎలాంటి లాభం లేదు,
- అప్రజాస్వామికం. భిన్నత్వంలో ఏకత్వం అనే భావన దెబ్బతింటుందనేది ప్రతి పక్షాల వాదన.
- అవిశ్వాస తీర్మానం ప్రతిపాదిస్తే ప్రభుత్వం కూలిపోతే నిర్ణీత కాలవ్యవధి నిబంధన అమలు కష్టం.

**జమిలి ఎన్నికలు సవాళ్ళు :-**

జమిలి ఎన్నికలు నిర్వహించాలంటే ఆచరణలో అనేక సవాళ్ళు ఎదురవుతాయి. వాటిలో ముఖ్యమైనవి పార్లమెంటుతో పాటు వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు నిర్వహించాలి. ప్రస్తుతం వీటికి వేరువేరు కాలపరిమితులు ఉన్నాయి. కొన్నిటికి గడువు పెంచటం, మరికొన్నిటికి తగ్గించడం చేయాలి. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టానికి సవరణలు చేయాలి. దానితోపాటు పలు కీలక రాజ్యాంగ సవరణలు చేయాలి. ఈ సవరణకు పార్లమెంటు 2/3 మెజారిటీతో ఆమోదించాలి. దేశంలో సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించాలి. ప్రస్తుత సంకీర్ణ యుగంలో 2/3 మెజారిటీ, దీనీతో పాటు సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించటం కష్ట సాధ్యం.

**పదవీకాలంలో మధ్యంతర ఎన్నికలు వస్తే ఏమవుతుంది?**

లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 83(2),172 ఐదేళ్ల పాటు నిర్ణీత కాలవ్యవధిని నిర్దేశిస్తున్నందున, ముందస్తు రద్దుకు సంబంధించిన నిబంధనలలు మరో సమస్య. పదవీకాలంలో మధ్యంతర ఎన్నికలు వస్తే ఏమవుతుంది? ప్రతి రాష్ట్రంలో మళ్లీ ఎన్నికలు నిర్వహిస్తారా, లేక రాష్ట్రపతి పాలన విధిస్తారా? అనేది ఓ చిక్కు సమస్య. 'ఐదేళ్ల కాలానికి ఎన్నికైన ఏదైనా ప్రభుత్వం మధ్యలో కూలిపోతే ఎలా? అక్కడ మళ్లీ ఎన్నికలు నిర్వహిస్తే కొత్త ప్రభుత్వం ఐదేండ్ల కాలానికి అధికారం చేపడుతుంది. అప్పుడు ఉమ్మడి ఎన్నికల లక్ష్యం దెబ్బతింటుంది. కొత్త ప్రభుత్వం కాలపరిమితిని మిగిలిన కాలానికి కుదించాలని కోవింద్ కమిటీ నివేదికలో పేర్కొంది. ఇది ప్రజాతీర్పుకు, సమాఖ్యస్ఫూర్తికి, ప్రజాస్వామ్య విలువలకు గొడ్డలి పెట్టులాంటిదే.

ప్రతి రెండు నెలలకొకసారి ఏదోఒకచోట ఎన్నికలు రావడం, అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోవడం, వనరుల వృథా నిజమే. ప్రస్తుతం ఒకేసారి అన్ని ప్రభుత్వాలను రద్దుచేసి (అసాధ్యం అయినప్పటికీ) జమిలి ఎన్నికలకు వెళ్లినా, అన్ని చోట్లా సంకీర్ణ ప్రభుత్వాలు కాకుండా ఏక పార్టీ ప్రభుత్వాలు వస్తాయని గారెంటీ లేదు. బహుళపక్ష ప్రజాస్వామ్య వ్యవస్థలో ఒక పక్షానికి సంపూర్ణ ఆధిక్యత రావడమనేది కష్టం. విశ్వాసం కోల్పోయి ప్రభుత్వం కూలిపోతే మళ్లీ మధ్యంతర ఎన్నికలు తథ్యం. మరి అప్పుడు జమిలి ఎన్నికల వల్ల ప్రయో జనమేమిటి? ప్రభుత్వం పరిపాలన కాలంలో మధ్యలో విశ్వాసం కోల్పోవడం పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రధాన విశిష్టత. అది ప్రజల అభిప్రాయానికి సూచిక. నియంతృత్వానికి చెక్ పెట్టే అవకాశం, బలహీనత మాత్రం కాదు.

**పరిమిత ఎన్నికల నిర్వహణ**

గతంలో లా కమిషన్ సూచించినట్లు ఒక సంవత్సరంలో వేరువేరు నెలలలో ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించవచ్చు. రెండు రోజులు నేషనల్ ఎలక్షన్స్ డేస్‌గా ప్రకటించి దేశం మొత్తం అన్ని రకాల ఎన్నికలను నిర్దిష్ట తేదీల్లో నిర్వహించాలి.

జమిలి ఎన్నికల నిర్వహణ వల్ల లాభాలతో పాటు ప్రతి కూలతలున్నాయి. రాజకీయ పార్టీలు తమ స్వప్రయోజనాలను పక్కన పెట్టి ప్రజాస్వామ్య స్ఫూర్తి పరిఢవిల్లేలా జమిలి ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలి.



- డా॥ వి.సతీష్

**జమిలి ఎన్నికలు ప్రయోజనాలు -ప్రతికూలతలు**

**ప్రయోజనాలు**

- తరుచు ఎన్నికల నిర్వహణను నివారించటం
- లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల సమయాన్ని తగ్గించటం
- ఎన్నికల వ్యయం ఆదా అవుతుంది
- పరిపాలనా సౌలభ్యం,అభివృద్ధిపై దృష్టి
- మానవ వనరులు ఆదా అవుతాయి
- సకాలంలో పాలసీ అమలు
- నిరంతరం ఎన్నికల ప్రచారం కంటే అభివృద్ధిపై దృష్టి పెట్టవచ్చు.
- ఓటింగ్ శాతం పెరుగుతుంది.

**ప్రతికూలతలు**

- సమాఖ్య స్ఫూర్తిని సవాలు చేస్తున్నవి.
- అప్రజాస్వామికం. భిన్నత్వంలో ఏకత్వం అనే భావన దెబ్బతింటుంది. రాజ్యాంగ విరుద్ధం.
- ఎన్నికల ఖర్చు అంత భారమేమీ కాదు.
- రాష్ట్రాల సమస్యలకు ప్రాధాన్యం తగ్గుతుంది
- భారతదేశ పరిస్తితులకు తగదు అధ్యక్ష తరహావిధానంలో అనుకూలం
- ఏక దృవ రాజకీయ వ్యవస్థను పునర్నిర్మిస్తుంది
- ఎన్నికల కోడ్ సాధారణ పాలనకు ఆటంకం కాదు.
- జాతీయ పార్టీలకు మేలు జరుగొచ్చు.

సూర్య



# హిందూ శ్మశాన వాటికలను అభివృద్ధి చేద్దాం

**– మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి**



ఇరిగెల సోదరులతో సమావేశమైన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో ఎంపీ బైరెడ్డి శబరి సహకారంతో నంద్యాల జిల్లాలోని అన్ని గ్రామాల్లో హిందూ శ్మశాన వాటికలను మొదటి విడతలో అభివృద్ధి చేసుకుందామని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో ఆళ్ళగడ్డ జనసేన అధికార ప్రతినిధి ఇరిగెల సూర్యనారాయణరెడ్డి తదితరులతో బైరెడ్డి సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడత హిందూ శ్మశాన వాటికలు, రెండో విడతలో ముస్లిం, క్రిస్టియన్ తదితరుల శ్మశాన వాటికలను బాగుచేసుకుందామని అవసరమైన గ్రామాల్లో ప్రతిపాదనలు తయారు చేసి ఎంపీ బైరెడ్డి శబరి ద్వారా అధికారులకు అందించాలన్నారు. ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని, ఉమ్మడి ప్రభుత్వంలో పేదలకు న్యాయం చేద్దామన్నారు. శిరివెళ్ళ, రుద్రవరం, ఆళ్ళగడ్డ తదితర మండలాల్లో పలు సమస్యల పరిష్కారం కోసం బైరెడ్డితో ఇరిగెల సూర్యనారాయణరెడ్డి సమాలోచనలు చేశారు. ఈసమావేశంలో జనసేన నాయకులు న్యాయవాది రెడ్డిగారి అమీర్‌బాషా, రుద్రవరం జనసేన మండల కన్వీనర్ లింగమయ్య గౌడు, నాయకులు చాంద్‌బాషా, పెద్దబాలయ్య, ఇబ్రహీంఖాన్, బాషా, నాగరాజు, శెట్టి, తేజనాథ్ తదితరులు పాల్గొన్నారు. చిరు వ్యాపారులకు న్యాయం చేస్తాం :నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ముందు ఉన్న చిరు వ్యాపారులకు న్యాయం చేస్తామని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి హామీనిచ్చారు. ఆదివారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో టీడీపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డిని నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఉన్న చిరు వ్యాపారులు కలిశారు. ప్రభుత్వ ఆసుపత్రిపై ఆధారపడి రోడ్డు ఫుట్‌పాత్‌పై పచ్చి టెంకాయలు, టీ, కాఫీ, రోగులకు, బాలింతలకు, చిన్న పిల్లలకు అవసరమైన చిన్న వస్తువులు తోపుడుబండ్లపై పెట్టుకుని వాటిని అమ్ముకుని కుటుంబాలను పోషించుకుంటున్నామని చిరు వ్యాపారులు వివరించారు. ఆసుపత్రి ముందు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని ట్రాఫిక్ పోలీసులు ఖాళీ చేయించారని, దీంతో మా కుటుంబ పోషణ కష్టంగా మారిందని చెప్పారు. ఎలాగైనా మాకు న్యాయం చేయాలని చిరు అంగళ్ళ వారు బైరెడ్డిని కోరడంతో ఎంపీ బైరెడ్డి శబరి, మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ల దృష్టికి, మున్సిపల్, ట్రాఫిక్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండ్‌ల దృష్టికి మీ సమస్య తీసుకుని వెళ్లి పరిష్కారం చేసేందుకు కృషి చేస్తానని బైరెడ్డి భరోసా ఇచ్చారు.

## విద్యార్థులు దేశానికి ఉపయోగపడే టెక్నాలజీలను తయారు చేయాలి – మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** విద్యార్థులు దేశానికి , రాష్ట్రానికి ఉపయోగపడే టెక్నాలజీలను తయారు చేయాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీలు రోడ్ల మలుపుల వద్ద ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు టెక్నాలజీ గురించి మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి ఆయన సతీమణి బి.సి ఇందిరమ్మలకు వివరించారు. విద్యార్థినీలు తయారు చేసిన ప్రాజెక్టు విన్న బి.సి జనార్ధన్ రెడ్డి వారిని అభినందించారు. విద్యార్థినీల రోడ్ల మలుపుల వద్ద ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించి వాటిని ఎలా అరికట్టాలో ఆలోచించి ప్రాజెక్టును తయారు చేశారు. మలుపుల వద్ద అటువైపు నుంచి వస్తున్న వాహనాన్ని ఇటువైపు నుంచి వెలుతున్న వాహనదారుడు ఎలా వాహనం వస్తుందో గుర్తించే విధంగా ప్రాజెక్టును తయారు చేశారు. ఈ సందర్భంగా మంత్రి బి.సి మాట్లాడుతూ విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టు రోడ్ల ప్రమాదాల నివారణకు ఎంతో ఉపయోగపడుతుందని భవిష్యత్తులో రాష్ట్రంలో రోడ్ల ప్రమాదాలు జరగకుండా ఈ టెక్నాలజీని ఉపయోగించే విధంగా ప్రయత్నిస్తానని తెలిపారు. దేశానికి రాష్ట్రానికి ఉపయోగపడే టెక్నాలజీతో ప్రాజెక్టులు తయారు చేయాలని విద్యార్థులను ప్రొత్సహిస్తే సైంటిస్టులుగా మారతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థినీలు తయారు చేసిన ప్రాజెక్టును తిలకిస్తున్న బి.సి దంపతులు

## ఎయిర్ పోర్టులో భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**ఓర్వకల్లు, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి అక్టోబర్ ఒకటవ తేదీ కర్నూలు జిల్లాకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వస్తున్న సందర్భంగా ఆదివారం ఓర్వకల్లు ఎయిర్పోర్టులో భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు సిబ్బందితో మాట్లాడుతూ ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాట్లు చేయాలని విధులు నిర్వహించే పోలీసులు స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు పోలీస్ జాగీలాలు, బాంబు స్క్వాడ్ బృందాలతో అప్రమత్తంగా ఉండాలని పోలీస్ బందోబస్తు తదితర ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు తగిన సూచనలు సలహాలు చేశారు. ఆయనతోపాటు ఎయిర్ పోర్ట్ ఇంటెలిజెన్స్ అధికారులు కర్నూలు ఆర్డీవో శేషిరెడ్డి , కర్నూల్ ఇన్చార్జి డీఎస్పీ శ్రీనివాసాచారి తాసిల్దార్ విద్యాసాగర్ సిఐలు ప్రసాద్ చంద్రబాబు నాయుడు పవన్ కిషోర్ కేశవరెడ్డి,ఎస్సైసునీల్ కుమార్,పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధితో అప్రమత్తమైన హెచ్. కైరవాడి

**మండలంలో పదిరోజులలో నాలుగు కేసులు నమోదు**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** హెచ్ కైరవాడిలో డెంగ్యూ కేసు నమోదు కావడంతో పంచాయతీ సిబ్బంది అప్రమత్తమైంది. గ్రామంలోని వీధుల్లో ఉన్న వేడదిబ్బలను ఆదివారం తొలగించి పంచాయతీ అధికారులు శుభ్రం చేస్తున్నారు. గత రెండు రోజుల క్రితం డీఎంహెచ్ఓ భాస్కర్ గ్రామాన్నిపరిశీలించి పారిశుధ్య కార్యక్రమాల పట్ల అసహనం వ్యక్తం చేశారు. వీధుల్లో ఉన్న మురుగు నీటిని తొలగించాలని, వీదుల్లో ఉన్న వేడదిబ్బలను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో స్పందించిన పంచాయతీ అధికారులు తొలగించే పనులు చేపట్టారు. గత పది రోజులలో మండలంలోని హెచ్ఎకైరవాడి, చిన్నమరివీడు, వేముగోడు గ్రామాలలో నాలుగు డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి. దీంతో జిల్లా వైద్యఆరోగ్య శాఖ అప్రమత్తమైంది. దీంతో వైద్య సిబ్బంది శని, ఆదివారాల్లో ఈ గ్రామాలలో నీరు నిలువ ఉన్న చోట ఆయిల్బాయిల్, ఎంఎల్ఆయిల్ సెయింగ్ చేయించారు. డెంగ్యూ వ్యాధి సోకిన వారి ఇండ్లలో దోమలు ప్రభలకుండా మందును పిచికారి చేశారు. ఇండ్ల పరిసరాలలో దోమలు ప్రబలకుండా పెరిత్రియం ద్రావణంను పిచికారి చేయించారు. గ్రామంలోని పలు వీదులలో మురుగునీరు నిలువ ఉన్న ప్రాంతంలో దోమల నివారణ మందును పిచికారి చేశారు.




హెచ్ కైరవాడిలో వీధుల్లోని పేడదిబ్బలను తొలగిస్తున్న పంచాయతీ సిబ్బంది

# దసరా పండుగ చేసేటట్లుగా లేదురా తంబి..

**– ఆకాశన్నంటున్న ధరలు – దేవుడి కొబ్బరికాయ సైతం పైపైకి**

**– ఆయిల్ ధరలు మరింత పైకి – నిత్యావసర వస్తువుల ధరలు సైతం**

**– కూటమి ప్రభుత్వంపై ప్రజల అసహనం**

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** దసరా అంటే హిందువులకు అతి ముఖ్యమైన పండుగ. పెద్దలకు సాంబ్రాని వేసి పితృదేవతలను సంతృప్తిపరుస్తూ ఎంతో ఆనందంగా దసరా పండుగను జరుపుకుంటారు. దేవీ శరన్నవరాత్రులుగా 9రోజుల పాటు జగన్మాతకు ఎంతో వైభవంగా ప్రతిరోజూ ఒక రోజు అలంకారంతో దర్శనమిస్తూ అమ్మవారి వైభోగం చూడతరమా అన్న చందంగా ఆలయాల్లో అమ్మోరికి పూజలు చేస్తారు. అయితే ఈ దసరా పండుగ మాత్రం దీపావళి పండుగ రాకముందే టపాసుల్లా నిత్యావసర వస్తువుల ధరలు టపాటపా అంటూ ధరలు పైపైకిపోతున్నాయి. ప్రధానంగా దేవుళ్ళకు భక్తులు ఒక కొబ్బరికాయ కొట్టి తమ మొక్కులు తీర్చుకుంటారు. అలాంటి కొబ్బరికాయ సైతం రూ.20ల నుంచి రూ.60ల వరకు పెరిగే సూచనలు ఉన్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారు. ఆయిల్ ధరలు చూస్తే ఒక్కసారిగా రూ.115ల ఉన్న ఆయిల్ ధర ఏకంగా రూ.130దాటి పోయిందంటే ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇలా ఒకదానికొకటి లింక్‌లా అన్ని నిత్యావసర సరుకుల ధరలు పైపైకి పెరుగుతుంటే సాధారణ, మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తిపోతూ దసరా పండుగ ఎలా చేసుకోవాలారా తంబి అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉల్లి కేజి రూ.50లు పలుకుతుండగా టమోటా కేజి రూ.30ల నుంచి పెంచుతూ తమ ఇష్టానుసారంగా వ్యాపారం చేస్తుండడంతో ప్రజలు కూటమి ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. దసరా పండుగకు కొత్త బట్టలు ధరించడానికి ఇప్పటికే షాపింగ్‌మాల్‌లు, వ్యాపారసంస్థలు డిస్కౌంట్లతో తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటుండగా నిత్యావసర ధరలు మాత్రం పెరిగిపోతుండడంతో ఈ దసరా ఉత్సవాలను ఎలా చేసుకోవాలో మధ్యతరగతి, సాధారన ప్రజలు ఆలోచనల్లో పడ్డారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వ పెద్దలు ధరల కట్టడికి చర్యలు తీసుకోకపోతే ప్రజలలో అసహనం పెరుగుతుందని పలువురు పేర్కొంటున్నారు.

## ట్రాన్స్‌ఫార్మర్ అమర్చారు – ప్రహరీ మరిచారు

**ఉయ్యాలవాడమేజర్,న్యూస్ః** ఉయ్యాలవాడ మండల కేంద్రమైన ఉయ్యాలవాడ సమీపంలో ఉన్న ఎపీ మోడల్ స్కూల్ వద్ద విద్యుత్ శాఖ వారు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ఈ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎలాంటి రక్షణ గోడ లేకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు భావిస్తున్నారు. పాఠశాల ప్రహరీ గోడకు ప్రక్కనే ఈ ట్రాన్స్‌ఫార్మర్ అమర్చడం వల్ల నిత్యం ఈ ప్రాంతంలో వందల మంది విద్యార్థులు సంచరిస్తుంటారు. మోడల్ స్కూల్‌లో దాదాపు నాలుగు వందల మందికిపైగా విద్యార్థులు విద్యను అభ్యశిస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ తక్కువ ఎత్తులో అమర్చటం దాని చుట్టూ ఎలాంటి ఫెన్సింగ్ ఏర్పాటు చేయకపోవడం ఆందోళన కలిగించే విషయం మండలస్థాయి అధికారులు నిత్యం ఈ రహదారిలో రాకపోకలు సాగిస్తున్నప్పటికీ ఈ అంశాన్ని గమనించకపోవడం విశేషం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



ఎపీ మోడల్ స్కూల్ వద్ద అమర్చిన ట్రాన్స్‌పార్మర్

## ప్రకృతి అందాల సోయగం నల్లమల

**– నల్లమలకే అందం తెచ్చిన అలనాటి దొరబావి వంతెన**



ప్రకృతి అందాలతో విరాజిల్లుతున్న నల్లమల

**మహానంది,మేజర్ న్యూస్:** నల్లమల అటవీ ప్రాంతం ప్రకృతి శోయ గాలతోఅందాలను విరజిమ్ముతూబాటసారులను ఆకట్టుకుంటున్నాయి. నంద్యాల జిల్లా పరిధిలోని మహానంది మండల పరిధిలో గల గాజుల పల్లె అంకిరెడ్డి చెరువు నుంచి ప్రారంభమయ్యే నల్లమల అందాలు దాదాపు 20 కిలో మీటర్ల మేర ప్రకాశం జిల్లా దిగువ మెట్ట వరకు కను విందు చేస్తూ ఉంటాయి. అలనాటి జ్ఞాపకాలు నేడు మొండి గోడలుగా కనిపిస్తున్న అవి చూపరులకు అందంగానే కనిపిస్తున్నాయి. దొరబావి వంతెన రైల్వే మీటర్ గేజ్ ఉన్న సమయంలో రైలు ప్రయాణీకులకు కనువిందు చేస్తూ ఆనందాన్ని నింపేంది. సినీ పరిశ్రమలను సైతం ఆకట్టుకున్న దొర బావి వంతెన నేడు కనుమరుగైపోయింది. ఎన్నో సూపర్ హిట్ సినిమాలను ఈ వంతెన పైన చిత్రీకరించారు. ప్రముఖ నటులు నందమూరి బాలకృష్ణ, విక్టరీ వెంకటేష్, అరవింద స్వామిలు నటించిన సినిమాలు ఈ చిత్రీకరించారు. బ్రిటిష్ కాలం నాటి ఈ దొరబావి వంతెన నేడు కాలగర్భంలో కలసిపోయింది. ఇక పచ్చని అందాలతో ఈ వంతెన రాతి స్తంభాలు మాత్రం మొండి గోడలుగా వాహనదారులను, బాటసారులను ఆకట్టుకుంటున్నాయి.

